


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 14, జూన్ 2024 | 16 పేజీలు


# సీతమ్మసాగర్ బ్యారేజ్‌ను సందర్శించిన
# రాష్ట్ర మంత్రుల బృందం

- గత ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే ప్రాజెక్టుకు గ్రహణం
- అన్ని అనుమతులతో వేగంగా పూర్తి చేస్తాం
- భూ నిర్వాసితులకు అండగా ఉంటాం



**అశ్వాపురం,జూన్13,ప్రభాతవార్త :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలపరిధిలోని అమ్మగారిపల్లి పంచాయతీ కుమ్మరిగూడెం వద్ద గోదావరినదిపై గతప్రభుత్వ హయాంలో నిర్మించ తలపెట్టిన సీతమ్మ సాగర్ బహుళార్ధసాదక ప్రాజెక్టును గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సాగునీటి పారుదల శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రెవెన్యూ గృహ నిర్మాణ పౌరసమాచార శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించారు.అమ్మగారిపల్లి వద్ద సీతారామ ప్రాజెక్టు హెడ్ రెగ్యులేటరీవద్దకు హెలీకాప్టర్‌లో చేరుకున్న మంత్రుల బృందానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అల ఖమ్మం ఎస్పి ఘనస్వాగతం పలికారు.

2 లో..

# చీకటి నింపిన
# గృహజ్యోతి..!



- దయనీయంగా మారిన బిల్ కలెక్టర్ల జీవితాలు
- తమను అర్టిజన్లుగా గుర్తించాలని వేడుకోలు

ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:ఇందిరమ్మ ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం కోట్లాది మంది పేదల గృహాల్లో ఉచితంగా వెలుగులు నింపింది. కానీ అదే విద్యుత్తు శాఖలో కాంట్రాక్టు బిల్లు కలెక్టర్లుగా పనిచేస్తున్న కుటుంబాల్లో ఆర్థికంగా చీకటి అలుముకుంటుంది. గృహజ్యోతి అమలుకు ముందు వీరికి నెలకు పదివేల నుంచి 15వేల వరకు జీతం మాదిరిగా ఆదాయం వచ్చేది. గృహజ్యోతి అమలు తర్వాత మార్చి నెల నుంచి వారి ఆదాయం రెండు వేలకు మించడం లేదు. వినియోగదారుడు డబ్బు చెల్లించిన రశీదు తెంచితేనే వీరికి పీస్‌రేటు కింద రెండు రూపాయలు ఆదాయం వస్తుంది.

మధ్యపేజీలో...

# రూ.300 కోట్ల
# సాగుభూములకు మోక్షం

- సాగుభూములకు మోక్షం
- ఏడు దశాబ్దాల పోరాటం ఫలించనున్నదా
- లబ్దిదారులంతా ఆంధ్రా రైతులేనా
- రెవెన్యూ-అటవీ శాఖల సంఘర్షణకు తెరపడుతున్నదా
- ముఖ్యమంత్రి స్థాయిలో వేగంగా కదులుతున్న ఫైల్లు
- కాస్తుకు అనుకూలంగా రెవెన్యూ నివేదికలు



మధ్యపేజీలో...

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

అశ్వారావుపేట మండలంలో రూ.300కోట్లకు పైగా ఖరీదైన సాగు భూములకు ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ మోక్షం కలిగిస్తున్నట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. ఏడు దశాబ్దాలకు పైగా ఈ సమస్యకు పరిష్కారం దొరక్క వందల సంఖ్యలో పేద రైతుకుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. ఇందులో 90శాతం ఆంధ్రావాళ్ళే ఉన్నారనేది కొత్తవిషయమేం కాదు. చాలా ప్రాధాన్యత కల్గిన ఈ అంశానికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి.

# తామర చెరువులో
# అవినీతి వూట!

- అభివృద్ధి పేరుతో కోట్లు స్వాహా
- పర్యవేక్షణ లోపం ... గుత్తేదారుదే హవా



మధ్యపేజీలో...

**సత్తుపల్లి,జూన్ 13, ప్రభాతవార్త:** సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని తామర చెరువు ఫ్రీడమ్ పార్కు అభివృద్ధి పేరుతో గుత్తేదారు నాసిరకం పనులు చేసి కోట్లాది రూపాయల నిధులు స్వాహా చేశారని, తవ్వే కొలది ఈ చెరువులో అవినీతి ఊట వెలుగుచూస్తుంది.

# సీతమ్మసాగర్ బ్యారేజ్‌ను సందర్శించిన రాష్ట్రమంత్రుల బృందం

(మొదటి పేజీ తరువాయి..)

సీతమ్మ సాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టు నిర్మాణపనులు అత్యంతవేగంగా జరుగుతున్న తరుణంలో ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు లేవంటూ కొందరు రైతులు చెన్నైలోని గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టును ఆశ్రయించి స్టే తీసుకొనిరావడంతో పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. సుమారు 5వేల కోట్ల రూపాయల అంచనావ్యయంతో గోదావరినదిపై రెండవ అతిపెద్ద ప్రాజెక్టుగా 36టీఎంసీల సామర్థ్యంతో 320మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా గతప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో కేంద్ర అటవీ పర్యావరణ ముందస్తు అనుమతులు సేకరించడంలో అశ్రద్ధ వహించడం, భూనిర్వాసితులకు సరియైన ప్యాకేజీ ఇవ్వలేదన్న అక్కసుతో రైతులు కోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలనే సంకల్పంతో మంత్రివర్గ బృందం బ్యారేజీని సందర్శించారు. ప్రస్తుత పరిస్థితి నిర్మాణ వ్యయం నిర్మాణపనులు ఏ దశకు చేరుకున్నాయనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

పర్యావరణ అనుమతులు సేకరించి ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డుగావున్న అవరోధాలను తొలగించుకొని ముందుకు సాగాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఖమ్మం పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ రామసాయం రఘురాంరెడ్డి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్థానిక ప్రజాప్రతినిధులు ఇరిగేషన్ శాఖ విద్యుత్ శాఖ రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.





# అంతా మా ఇష్టం..!!

- రింగైన నవాబుపేట సంత టెండర్..!
- టెండరు దారులకు బెదిరింపులు..!?
- టెండరు రద్దుచేయాలని ఈవోకు ఫిర్యాదు

*లింగాలఘణపురం, జూన్ 13 (ప్రభాతవార్త) :* జనగామ జిల్లా లింగాలఘణపురం మండలంలోని నవాబుపేట శ్రీ కోదండరామస్వామి టెంపుల్ ఆవరణలో జరిగే వారాంతపు సంత టెండరు దారుల బెదిరింపులతో రింగ్ కాగా సదరు టెండర్‌ను రద్దుచేయాలని దేవస్థానం మాజీ డైరెక్టర్ మేకపోతుల నరసింహులు ఆలయ ఈవోకు ఫిర్యాదు చేసిన సంఘటన గురువారం నెలకొంది. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి... తెలంగాణలోని అతిపెద్ద సంత అయిన నవాబుపేట సంతలో పశువులు తీసుకెళ్లడానికి గాను లారీలగడ్డను వేలంపాట కోసం ప్రతీ సంవత్సరం టెండర్ నిర్వహించే వారు. ఇంతకుముందు సంవత్సరం రూ.16లక్షలకు పైగా వేలం పాటలో పోగా గత సంవత్సరం కూడా రింగై రూ.9,25లక్షలకు దక్కించుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈసంవత్సరం కూడా గురువారం కూడా ఆలయ అధికారులు నిర్వహించిన టెండర్‌ను నవాబుపేటకు చెందిన గోసుల శ్రీనివాస్ గత సంవత్సరం టెండరుదారులతో కలిసి ఈసారికూడా రూ.9,35లక్షలకు వేలం పాటను దక్కించుకున్నారు. కాగా, ఈవిషయమై నవాబుపేటకు చెందిన కోదండరామస్వామి దేవస్థానం మాజీ డైరెక్టర్ మేకపోతుల నరసింహులు మాట్లాడుతూ నవాబుపేట దేవస్థానం అధికారుల సమక్షంలో నిర్వహించిన టెండర్ షెడ్యూల్ టెండర్ ఫామ్స్‌ను, డీడీలు96 తీసుకొని వీరందరూ కుమ్మక్కై రింగ్ చేసి ఐదు డీడీలు మాత్రమే దేవాదాయ శాఖ టెండర్లలో వేశారని, మిగతా 91డీడీలకు ప్రతీ డీడీకి రూ.6వేల చొప్పున ఇచ్చి వారిని బెదిరింపులకు గురిచేసి టెండర్‌లో పాల్గొనకుండా అడ్డుకుని టెండరు దారులు రింగై వేలంపాటను దక్కించుకున్నారని ఆరోపించారు. ఈవిషయమై టెండర్‌ను రద్దు చేయాలని కోరుతూ ఆలయ ఈవో లక్ష్మీ ప్రసన్నకు లిఖితపూర్వకంగా మేకపోతుల నరసింహులు ఫిర్యాదు చేశారు. అలాగే ఈ టెండర్ విషయమై కఠినచర్యలు తీసుకోవాలని, టెండర్‌ను రద్దు చేయాలని ఈవోను కోరగా ఈవిషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్తానని తెలియచేశారని ఫిర్యాదుదారుడు తెలిపారు. కార్యక్రమంలో ఈవో లక్ష్మీ ప్రసన్న, ఇన్‌స్పెక్టర్ సుమతి, సీనియర్ అసిస్టెంట్ మోహన్, రవితేజ, రమేష్, ఎల్లాగౌడ్ పాల్గొన్నారు.



# నిషేధిత గుట్కాలు అమ్మితే కఠినచర్యలు తప్పవు

*పాలకుర్తి, జూన్ 13 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలకేంద్రంలో వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఆదేశానుసారం కిరాణ షాపులను, పాన్‌షాపులలో తనిఖీలు నిర్వహించినట్లు ఏసీపీ అంబటి నర్సయ్య తెలిపారు. గురువారం మండలకేంద్రంలోని కిరాణ షాపులను, పాన్‌షాపులలో తనిఖీలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిషేధిత గుట్కాలు గానీ అమ్ముకూడదని అమ్మితే కఠినచర్యలు తప్పవని షాపు యజమానులకు తెలిపారు. కార్యక్రమంలో పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి, ఎస్ఐ సాయిప్రసన్నకుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి సానుకూల స్పందన



*పాలకుర్తి, జూన్ 13 (ప్రభాతవార్త) :* పాలకుర్తి మండలకేంద్రంలో ఆర్ఎంపీ, పీఎంపీ సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేణు, సోమేశ్వర్ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డిని తమ సమస్యల పరిష్కారం కోసం కలిసినట్లు తెలిపారు. తమ సమస్యలను తెలుపగానే వెంటనే స్పందించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. దీంతో సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసినట్లు తెలిపారు.

# పీటీఐ లచే డీఈవోకు సన్మానం



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :* జనగామ జిల్లాలో పనిచేస్తున్న పీటీఐలు (పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్స్) గురువారం జనగామ జిల్లాకేంద్రంలో డీఈవో కె.రామును ఘనంగా సన్మానించారు. తమకు రెన్యువల్ త్వరగా వచ్చినందున వారు ప్రత్యేకంగా డీఈవోకు ధన్యవాదాలు తెలియచేశారు. ఈసందర్భంగా పీటీఐల సంఘం జిల్లా అధ్యక్షులు జె.దిలీప్‌కుమార్ మాట్లాడుతూ తమకు పాఠశాలలో విద్యాబోధన కోసం అవసరమైన కుట్టుమిషన్లు, మెటీరియల్ అందించినట్లయితే పిల్లలకు ఎక్కువ సేవలు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం డీఈవో కె.రాము మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకరావాలని కోరారు. కార్యక్రమంలో పీటీఐల సంఘం ప్రధాన కార్యదర్శి ఎ.రఘుపతి, కోశాధికారి మంజుల, పీటీఐలు జుబేదా, రమణకుమార్, భిక్షపతి, మహేందర్, అరుణ, రజిత, శారద, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సేవరత్న అవార్డు గ్రహీత కొట్టే సతీష్ నీ ఘనంగా సన్మానించిన కాటారం ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు

కాటారం, జూన్ 13, ప్రభాతవార్త

కాటారం మండల కేంద్రమైన గారేపల్లి గ్రామానికి చెందిన కొట్టే సతీష్ విదేశాల్లో ఉన్నత చదువులు చదివి తన గ్రామంలో బిజినెస్ స్థాపించి పలువురికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, అలాగే స్వయంకృషి స్వచ్ఛంద సంస్థను నిర్వహిస్తున్నాడు. స్వచ్ఛంద సంస్థ ద్వారా కరోనా టైంలో మరణించిన వారికి అంత్యక్రియలు నిర్వహించడం, గ్రామంలో పేదవారికి సహాయం చేయడం మరియు పేద పిల్లలు చదువుకోవడంతో సహాయం అందించడం, పదో తరగతి పిల్లలకు ఫైనల్ ఎగ్జామ్స్ సమయంలో పెన్నులు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో ఫలితాలు సాధించిన అమ్మాయిలకు నగదు పురస్కారం కూడా ఇవ్వడం జరిగింది. స్వచ్ఛంద సంస్థ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. వీరి యొక్క సేవలను గుర్తించి జాతీయ స్థాయిలోని బహుజన సాహిత్య అకాడమీ వారు 2024 సంవత్సరానికి జాతీయ సేవరత్న అవార్డును కొట్టే సతీష్ కు ప్రధానం చేశారు. ఈ అవార్డు రావడంతో తనపై ఇంకా బాధ్యత పెరిగిందని, రాబోయే కాలంలో కాటారం మండలంలో మరిన్ని సేవలు చేయడానికి స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ ముందు ఉంటదని కొట్టె సతీష్ తెలిపారు. అనంతరం అవార్డు గ్రహీత కొట్టే సతీష్ కు ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమం అనంతరం వారు సతీష్ కు స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కాటారం మండల ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు అనంతుల రమేష్ బాబు, అనంతుల శ్రీనివాస్, బచ్చు ప్రకాష్, పవిత్రం శ్రీనివాస్, మద్ది నవీన్ కుమార్, కలికోట శ్రీనివాస్, దారం నగేష్ కుమార్ పాల్గొన్నారు.



# నేడు టీజీ ఐసెట్-2024 ఫలితాలు

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 13 (ప్రభాతవార్త) :* తెలంగాణ రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశాలకు సంబంధించిన టీజీ ఐసెట్ 2024 ఫలితాలను శుక్రవారం మధ్యాహ్నం 3గంటల 30నిముషాలకు హైదరాబాద్‌లో విడుదల చేస్తామని టీజీ ఐసెట్ కన్వీనర్ ఆచార్య నరసింహాచారి తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య లింబాద్రి కేయూ ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ వాకాటి కరుణ ఐఏఎస్ ఆచార్య వెంకటరమణ ఆచార్య మహమూద్ ఆచార్య శ్రీరామ్ వెంకటేష్ పాల్గొంటారని టీజీ ఐసెట్ కన్వీనర్ ఆచార్య నరసింహాచారి తెలిపారు.

# రూ.75 లక్షల విలువైన 186 కేజీల గంజాయి పట్టివేత

## - అభినందించిన జిల్లా ఎస్పీ



కొత్తగూడెం క్రైం, (ప్రభాతవార్త): విశ్వసనీయ సమాచారం మేరకు వన్‌టౌన్ ఎస్సై విజయ తన సిబ్బందితో కలిసి కొత్తగూడెం బస్టాండ్ సమీపంలోని అండర్‌బ్రిడ్జి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మధ్యాహ్నం 2 గంటలకు ముగ్గురు వ్యక్తులు స్విఫ్ట్ డిజైర్ టీఎస్ 17 జే 4458 నంబర్ గల కారులో అనుమానాస్పదంగా కనిపించారు. ఆ కారును క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. పూర్తిగా కారును సోదా చేయగా మొత్తం 93 ప్యాకెట్లలో 186 కేజీల బరువు ఉన్న రూ.75 లక్షల విలువ చేసే నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకొని వారిని పట్టుకోవడం జరిగింది. జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కలిసి వన్‌టౌన్ పోలీసులు ఈ గంజాయిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా సీఐ కరుణాకర్ వివరాలు వెల్లడించారు. పట్టుబడిన వారిలో కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం ఎల్లంపేట్‌కు చెందిన పెనుగొండ నరసింహులు, కుంచం లక్ష్మణ్‌లతో పాటు అదే మండలం నందితండాకు చెందిన భూక్యా లక్ష్మణ్‌లు ఉన్నారు. పట్టుబడిన ముగ్గురు నింధజతులు ఒరిస్సా రాష్ట్రం మల్కాన్‌గిరి అటవీ ప్రాంతంలో కొనుగోలు చేసి మహారాష్ట్ర షోలాపూర్‌లో విక్రయించేందుకు నిషేదిత గంజాయిని తీసుకెళ్తుండగా పట్టుకోవడం జరిగిందని వెల్లడించారు. ఈ ముగ్గురిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించడం జరిగిందని తెలియజేశారు. వాహన తనిఖీలలో నిషేధిత గంజాయిని అక్రమంగా తరలించే నింధితులను పట్టుకున్న సీసీఎస్, వన్‌టౌన్ పోలీసులను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అభినందించారు.

## నేరాలు-దారుణాలు

## పిడుగు పాటుకు గీతకార్మికుని మృతి



బోనకల్, జూన్ 13, (ప్రభాతవార్త): పిడుగు పాటుకు గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మోటమర్రిలో జరిగింది. మోటమర్రికి చెందిన చిట్టిమోదు విష్ణు(45) కల్లు గీసేందుకు వెళ్లి చెట్టుపైకి ఎక్కేందుకు ఉండగా గురువారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో పాటు పిడుగు పడింది. దీంతో కృష్ణ తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. అతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## లంక శివ కుటుంబాన్ని పరామర్శించిన రేగా



దుమ్ముగూడెం, (ప్రభాతవార్త): దుమ్ముగూడెంమండలంలోని దుమ్ముగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు లంక శివ మాతృమూర్తి రమాదేవి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు గురువారం లంక శివ కుటుంబాన్ని పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా రమాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి, సాగి శ్రీనివాసరాజు, ఎం.డీ.జానిపాషా, కొత్తూరు సీతారామారావు, దామెర్ల శ్రీనివాసరావు, మోతుకూరి శ్రీకాంత్, జలకర్ర గంగరాజు, నరేంద్ర, జోగా బుజ్జి, జుంజురి జైసింహా, పాల్గొన్నారు.

## దళిత గ్రామాల్లో ఇసుక ర్యాంపు నిర్వహణ తొలగించాలి

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త): మండల పరిధిలోని దళితగ్రామమైన రేగుబల్లి గ్రామ సమీపంలో గోదావరికి ఇసుక ర్యాంపును సొసైటీ పేరుతో అనుమతిని ఇచ్చి దళిత వాడల్లో కాలుష్యం నివారించేందుకు ఇసుక ర్యాంపును నిలిపివేయాలని దళిత హిందూ మాలనాడు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు అధికారులను డిమాండ్ చేశారు. రేగుబల్లి గ్రామంలో గురువారం ఆ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. సొసైటీ పేరుతో ఎస్టీ సొసైటీ పేరుతో దళిత గ్రామాల్లోని ర్యాంపును తయారు చేసి ఇసుక తోలకాలు, రౌడీయిజాలు ఎక్కువ అయ్యాయని, రేగుబల్లి గ్రామం వద్ద నిర్వహిస్తున్న ఇసుక ర్యాంపును మూసివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంచర్ల వినోద్, జంగాల భిక్షం, కే.మనోహరరావు తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాల హుండీ లెక్కింపు



దుమ్ముగూడెం, (ప్రభాతవార్త): దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో గురువారం భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. 147 రోజుల హుండీ ఆదాయం రూ.17,19,292లు ఆదాయం వచ్చినట్లు దేవాలయ అధికారులు తెలిపారు. మూడు మలేషియా రింగిట్స్ కూడా హుండీలో లభ్యమైనట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు భవాని రామకృష్ణ, కత్తి శ్రీనివాసరావు, పర్ణశాల ఇంచార్జ్ అనిల్ పలువురు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం



దుమ్ముగూడెం, (ప్రభాతవార్త): దుమ్ముగూడెం మండల పరిధిలోని అంజిపాక గ్రామంలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో గురువారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో విజేతలకు బహుమతులు ప్రధానం గురువారం జరిగింది. విజేతలకు రిపోర్టర్ రాము చేతులమీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఫైనల్ మ్యాచ్‌లో మంగువాయిబాడువా జట్టు, బండిరేవు గ్రామానికి చెందిన రఘులెవెన్ జట్టు తలపడగా మంగువాయిబాడువా జట్టు విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.25వేల నగదు షీల్డ్, ద్వితీయ స్థానంలో జట్టుకు రూ.10వేల షీల్డ్ అందించారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు మాట్లాడుతూ .. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని, ఏజెన్సీలోని యువత విద్యాక్రీడల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెల్లం హరికృష్ణ, తునికి కామేశ్వరరావు, నిర్వహక కమిటీ సభ్యులు, చరణ్, ముత్యాలరావు, చంద్రశేఖర్, ఉబ్బా వెంకట్, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 25వ డివిజన్‌లో మర్రిబావిని వెంటనే శుభ్రపర్చాలి





కార్పొరేషన్, జూన్ 13, (ప్రభాతవార్త): నగరంలో 25వ డివిజన్ కుమ్మరిబజార్ మర్రిచెట్టు సెంటర్ నందు ఉన్న అతిప్రాచీనమైన మర్రిబావిలో చెత్త చెదారం పేరకపోయి మురికి కంపుతో అతి దుర్గంధ వాసన రావడంతో చుట్టు పక్కల నివసించే ప్రజలు ఇబ్బందులు పడుతూ అనారోగ్యం పాలవుతున్నారని అలాగే దోమల బెడద ఎక్కువగా ఉందని పాలకులకు ఎన్నిసార్లు విన్నవించిన ఇప్పటి వరకు శుభ్రం చేయకపోగా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసి ఆందోళనకు దిగారు. ఆ ప్రాంతంలో నివసించే ఒక వ్యక్తికి ఇటీవలే దోమకుట్టి బోదకాలు వచ్చిందని, పోయిన సంవత్సరం వానాకాలంలో డెంగ్యూ, మలేరియా వ్యాధులతో అనేక ఇబ్బందులు పడ్డారని తెలియజేశారు. మళ్లీ మళ్లీ ఇలాంటివి పునరావృత్తం కాకుండా మర్రిబావిని వెంటనే శుభ్రపర్చాలని మున్సిపాలిటీ అధికారులను వేడుకున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త): అక్రమంగా పేదల బియ్యం తక్కువ ధరకు కొనుగోలు చేసి చింతూరు మండలం చట్టి గ్రామానికి తరలిస్తుండగా దుమ్ముగూడెం పోలీసులు గురువారం దాడి చేసి పట్టుకున్నారు. మండల పరిధిలోని చిన్ననల్లబెల్లి గ్రామం వద్ద దుమ్ముగూడెం పోలీసులు గురువారం వాహన తనిఖీలు చేస్తుండగా ఆటోలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించగా ఆటోను తనిఖీ చేయగా అందులో 10 క్వింటాల రేషన్‌బియ్యం ఉండడంతో స్వాధీన పరుచుకున్నారు. ఆటోలో ఉన్న వ్యక్తులు కూనవరం మండలం కూటూరు గ్రామానికి చెందిన గుడివాడ గంగాధర్, సున్నం విజయ్‌లుగా గుర్తించారు. తక్కువ ధరకు రేషన్‌బియ్యాన్ని కొనుగోలు చేసి చింతూరు మండలం చట్టి గ్రామానికి చెందిన అజ్గర్ అనే వ్యక్తికి ఎక్కువ ధరకు అమ్ముతుంటామని నిందితులు పోలీసులకు తెలిపారు. ఆ ఇద్దరు వ్యక్తులపై దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి పట్టుకున్న బియ్యాన్ని సివిల్‌సప్లై అధికారులకు అప్పగించారు.




# మనుగడ కోసమే మావోయిస్టుల దుశ్చర్య

**-మావోల చర్యలతో భయబ్రాంతులకు గురౌతున్న గిరిజనం**

**-ఎస్పీ రోహిత్‌రాజ్**

*చర్ల ప్రభాతవార్త:*

తెలంగాణ ఛత్తీస్‌ఘఢ్ సరిహద్దు ప్రాంతమైన పూసుగప్ప అటవీ ప్రాంతంలో నివసించే ఆదివాసీలు తాము అడవులలోనికి వెళ్ళాలంటే మావోయిస్టులు పెట్టిన మందుపాతరల వలన ప్రాణహాని ఉందని పోలీసులకు ఇటీవల ఫిర్యాదు చేయడంతో పోలీసులు అట్టి అనుమాన స్పద అటవీ ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేయగా మావోయిస్టులు అమర్చిన బూబీ ట్రాప్స్ బయటపడ్డాయి. భారీగాగుంతలు త్రవ్వి ఏర్పాటు చేసిన 58 బూబీ ట్రాప్స్ నుంచి 3350 పదునైన కడ్డీలను తొలగించి వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారని జిల్లా ఎస్పీ కార్యాలయం పేరిట గురువారం పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. ఆదివాసీలకు మంచి చేస్తున్నామని మాయమాటలు చెబుతూ వారి ప్రాణాలకు ముప్పు వాటిల్లేలా నిషేధిత మావోయిస్టు పార్టీ నాయకులు ప్రవర్తిస్తున్నారని, తెలంగాణ–ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రాల సరిహద్దు



ప్రాంతాల్లో నివసించే అమాయకపు ఆదివాసీ ప్రజలు మావోయిస్టుల దుశ్చర్యల వలన నిత్యం బిక్కు బిక్కు మంటూ జీవనంస ఆగిస్తున్నారని ఆదివీసులు జంతువులు సంచరించే ప్రాంతాలలో వారు అమర్చిన ఐఈడీస్ బూబీ ట్రాప్ వలన ఇప్పటికే చాలా మంది ప్రాణాలను కోల్పోవడం తీవ్రంగా గాయాలపాలవ్వడం జరిగిందని తెలిపారు. కావున సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎదురు కాల్పులు జరిగినప్పుడు నిజనిర్ధారణ పేరుతో హడావిడి చేసే ప్రజాసంఘాలు ఆదివాసీల పట్ల జరిగే అన్యాయాల విషయంలో ఎందుకు ప్రశ్నించడం లేదని ఆదివాసీల కోసమే మా పోరాటం అంటూ నీతులు వల్లించే మావోయిస్టు నాయకులు సరిహద్దు ప్రాంతాల్ని తమ ఆదీనంలోకి తీసుకుని అటవీ ప్రాంతాన్ని ఒక కోటలాగా తయారు చేసుకుని ఎవ్వరూ తమ దగ్గరకు చేరకుండా ఇలాంటి నీచమైన పనులకు తెగబడుతున్నారు. తాము ఉన్న ప్రాంతాలను శత్రు దుర్భేద్యం పేరుతో పోలీసుల నుంచి రక్షణ అని చెప్తూ జల్ జమీన్ జంగిల్ తమవే అనుకుని జీవనం సాగించే అమాయక ఆదివాసీ గిరిజన ప్రజలను నివారించడానికి బూబీట్రాప్స్, ఐఈడీలను అమర్చుకుని ఆదివాసీల ప్రాంతాల్లో వారికే రక్షణ కరువయ్యేట్లు చేస్తున్నారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడుతూ మావోయిస్టులు వారికి నచ్చిన విధంగా రాజ్యాలు సృష్టించుకుని అమాయకుల ప్రాణాలు తీస్తున్నారని వ్యవసాయ రీత్యా అటవీ ఉత్పత్తుల సేకరణలో భాగంగా సంచరించే ఆదివాసీలకు మావోయిస్టులు తీవ్ర నష్టం కలిగేలా చేస్తున్నారు. విద్యా, వైద్యం, రవాణా వంటి సౌకర్యాలను ఆదివాసీలకు అందకుండా మావోయిస్టులు అడ్డుపడుతున్నారు. సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు జరిగే నష్టానికి పూర్తి బాధ్యత మావోయిస్టు పార్టీ వహించాలి. సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజల సంక్షేమ అభివృద్ధి కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందని, కావున ప్రభుత్వానికి సహకరించాల్సిందిగా ప్రజలకు పోలీసు శాఖ విజ్ఞప్తి చేస్తుందని ఎస్పీ కార్యాలయం పేరిట పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొని ఉంది.

## ఆల్‌పెన్షనర్స్ కార్యాలయాన్ని సందర్శించిన ఎస్బీఐ మేనేజర్

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలంలోని పాత ఎల్ఐసీ కార్యాలయం ఎదురుగా గల ఆల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంను భద్రాచలం మెయిన్ బ్రాంచ్ ఎస్బీఐ మేనేజర్ మధుసూదన్‌శర్మ సందర్శించారు. పెన్షనర్లకు బ్యాంకు వారందించే సేవలను పెన్షనర్‌లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెన్షనర్‌ల సమస్యలు ఏమైనా ఉన్నట్లుయితే మా దృష్టికి తీసుకుని వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్‌పెన్షనర్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కే.ఎస్.ఎల్.వీ.ప్రసాద్ ,గౌరవ అధ్యక్షుడు వై.మంగయ్య, కోశాధికారి డీ.కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు ఎస్.రాజబాబు, కార్యదర్శి టీ.శివప్రసాద్, ఉపధ్యక్షుడు సుబ్బయ్యచౌదరి, పంపన సత్యనారాయణ, నాయకులు ఎస్.ఐలయ్య, చుక్కా రాంబాబు, బీ.రాజు, విష్ణు, మొలకల సుబ్రహ్మణ్యం, వీ.రాంబాబు, ఐ.వీ.వీ.సత్యనారాయణ, జయరావు, వి.రాంబాబు, కన్నయ్యలాల్, తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల గెట్ టూ గెదర్

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఉద్యోగుల భద్రాచలం భవనం నందు గెట్ టూ గెదర్ సమావేశం జీ.భూషన్‌రావు అధ్యక్షతన గురువారం కూనవరం రోడ్డులోని కార్యాలయంలో జరిగింది. ముఖ్య అతిథులుగా జిల్లా బాధ్యులు వెస్లీ ప్రెసిడెంట్ ఆర్.వెంకటేశ్వరరావు, జీ.ఎస్.మోహన్‌రావు, ట్రెజరర్ పాల్గొని ఇన్‌కం ట్యాక్స్ ఫైల్ చేసుకుని విధానం, ఈహెచ్ఎస్ కొత్తకార్డు కొత్తగూడెంలో తీసుకువచ్చానని, తదితర అంశాలను వివరించారు. అదేవిధంగా ఎస్బీఐ రామాలయ బ్రాంచ్ మేనేజర్ మధుసూదనాచార్యులు హాజరై లోను తీసుకుని విధంగా వాటి సమస్యలను తెలిపారు. మొబైల్ ద్వారా జరిగే మోసాలపై తగు జాగ్రత్తలు తెలియజేశారు. అనంతరం భద్రాచలం అధ్యక్షుడు భూషన్‌రావు మాట్లాడుతూ .. పెన్షన్ 2,3 నెలలు రాని వారు వెంటనే టీఏపీపీ పీవోజీవో ద్వారా చేయించుకోవాలన్నారు. ఈ నెల 20న మెడివిజన్ కంటి వైద్యశిభిరం నిర్వహించబడునని, జూలై 2024 నాటికెల్లా ఐటీ ఈఫైల్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీ.వెంకన్న, ఎస్.హనుమంతరావు, మధుసుదన్‌రావు, ఎంఏ ఖాదర్, రామచంద్రరావు, బడేమియా, జీ.తులసీదాసు, సీహెచ్ యూ.నరసింహులు, జే.సత్యనారాయణ, కాశీం తదితరులు పాల్గొన్నారు.



## దొంగను అదుపులోకి తీసుకున్న దేవస్థాన టీఎస్‌పీఎఫ్ సిబ్బంది

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు చెందిన అన్నదాన సత్రం వద్ద ఓ వ్యక్తి అనుమానస్పదంగా సంచరిస్తూ వాటర్ పైపులను కట్ చేసి తరలిస్తుండగా గమనించిన స్థానికులు టీఎస్‌పీఎఫ్ పోలీసులకు సమాచారం అందించారు. క్షణాల వ్యవధిలో స్పందించిన టీఎస్‌పీఎఫ్ సిబ్బంది దొంగను పట్టుకుని స్థానిక పోలీసు స్టేషన్‌లో అప్పగించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ మహేష్, కానిస్టేబుల్లు ప్రకాష్, వీరేంద్రనాధ్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. సకాలంలో స్పందించి దొంగను పట్టుకున్న సిబ్బందిని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి అభినందించారు.

## విత్తన షాపులలో టాస్క్‌ఫోర్స్ బృందం ఆకస్మిక తనిఖీ

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని పలు విత్తన దుకాణాల్లో విత్తన టాస్క్‌ఫోర్స్ బృందం గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఏడిఏ ఆఫ్జల్ భేగం, పట్టణ ఎస్సై విజయలక్ష్మి, మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్‌లు ఈ దాడుల్లో పాల్గొని నాణ్యమైన విత్తనాలు, రైతులకు లైసెన్స్ కలిగిన సీడ్ డీలర్స్ అమ్ముతున్నారా .. లేదా అని అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులను, కంపెనీ లైసెన్స్‌లను, కంపెనీ లైసెన్స్‌లను ,పత్తి ప్యాకెట్లు, రకరకాల కంపెనీలకు చెందిన విత్తనాలను పరిశీలించారు. అనంతరం ట్రాన్స్‌పోర్ట్ గోడౌన్‌ను సందర్శించారు. బాన్ చేసిన గ్లైపోసెట్ మందులు కానీ, నకిలీ విత్తనాలు కానీ అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని, సీడ్ యాక్ట్ ప్రకారం కేసులు బుక్ చేస్తామని హెచ్చరించారు. నాణ్యమైన విత్తనాలనే రైతులకు అమ్మాలని సూచించారు.



## అక్రమంగా తరలిస్తున్న నాటుసారా పట్టివేత

**-నాటుసారా విక్రయిస్తున్న నలుగురిపై బైండోవర్ కేసులు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



భద్రాచలం ఎక్సైజ్ సీఐ రహిమున్నీసాభేగం ఆదేశాలతో ఎక్సైజ్ శాఖ సిబ్బంది దుమ్ముగూడెం మండలంలోని గురువారం నాటుసారా తరలిస్తున్న వ్యక్తిపై దాడులు చేసి గురువారం అదుపులోకి తీసుకున్నారు. మండల పరిధిలోని లచ్చిగూడెం గ్రామం వద్ద ద్విచక్రవాహనంపై నాటుసారాను తరలిస్తున్న రేగుంట గ్రామానికి చెందిన పాయం నర్సింహారావు, కల్లూరు నాగేశ్వరరావు అనే ఇద్దరు వ్యక్తులు నాటుసారా తరలిస్తుండగా ఎక్సైజ్ శాఖ సిబ్బంది దాడులు చేసి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 20 లీటర్ల నాటుసారాను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేశారు.

**-నలుగురు వ్యక్తులపై బైండోవర్ కేసులు**

నాటుసారా విక్రయాలు చేస్తున్న నలుగురు వ్యక్తులపై ఎక్సైజ్ శాఖ సిబ్బంది బైండోవర్ కేసులు నమోదు చేసి దుమ్ముగూడెం తహసిల్దార్ హాజరు చేశారు. మండల పరిధిలోని రేగుంట, చిన్ననల్లబెల్లి, రామచంద్రాపురం గ్రామాలకు చెందిన నలుగురు వ్యక్తులను దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు సీతారామరాజు, సాయిరాం, సిబ్బంది అలీం, బాబు, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## భవ్య శ్రీ మంచి భవిష్యత్తు ఉంది

**-మాజీ ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు**

*చర్ల ప్రభాతవార్త:*

ఐఐటిలో సీటు సాధించిన తోటమల్ల భవ్య శ్రీకి మంచి భవిష్యత్తు ఉందని మాజీ ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు అన్నారు. గురువారం చర్లలో పార్టీ సీనియర్ నేత దొడ్డి తాతారావు అల్లుడు ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వచ్చిన ఆయ స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన భవ్య శ్రీ అభినందన సభలో పాల్గొని ప్రసంగించారు. ఏజన్సీ ప్రాంత విద్యార్థుల్లో మంచి ప్రతిభ ఉందని, కాని కొందరు మధ్యలోనే చదువులకు దూరం అవుతున్నారని అన్నారు. వాళ్లకు సరైన గైడెన్స్ లేకపోవడేమే కారణం అన్నారు. మంచిగా చదువుకొని ఉన్న ఊరుకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. అనంతరం భవ్యశ్రీని శాలువాతో సత్కరించారు. విద్యార్థిని తండ్రి తోటమల్ల రమణమూర్తి, బీఆర్ఎస్ నాయకులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోయం రాజారావు, దుమ్ముగూడెం జెడ్పీటీసీ అన్నె సత్యాలు, లంకరాజు, పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలి

## ట్రైకార్ రుణాలు విడుదల చేయాలి
## తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం

*బోనకల్, జూన్ 13, ప్రభాతవార్త*

ఖమ్మం జిల్లా గిరిజనుల సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఖమ్మంలో ఐటిడిఏను ఏర్పాటు చేయాలని పెండింగ్‌లో ఉన్న ట్రైకార్ రుణాలు విడుదల చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని రావినూతల తండాలో గురువారం జరిగిన సంఘం రాష్ట్ర మహాసభలో భూక్యా వీరభద్రం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక ప్రభుత్వాలు మారినా గిరిజన జీవన విధానంలో మార్పు రాలేదని అన్నారు. నిరుద్యోగం పెరిగిపోతుందని, గిరిజనుల్లో పేదరికం, దరిద్రం



పెరగడానికి ప్రభుత్వాలే కారణమని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలు అమలుకు చర్యలు చేపట్టాలని కోరారు. గిరిజను నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. గిరిజనుల నివాస గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అంతర్గత రోడ్లు, డ్రైనేజీ సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఈనెల 20 వైరాలో జరిగే గిరిజన సంఘం రాష్ట్ర స్థాయి రాజకీయ, సామాజిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలన్నారు. తెలంగాణ గిరిజన సంఘం



గ్రామ నూతన కమిటీని 12 మందితో ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా బానోతు నాగేశ్వరరావు, రావూరి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావినూతల మాజీ సర్పంచ్ గుగులోత్ పంతు నాయక్, మండల కార్యదర్శి ఆజ్మీర గోపి నాయక్, గుగులోతు నరేష్ నాయక్, ఎ.మోతిలాల్ నాయక్, తండా వాసులు ధరావత్ కృష్ణ నాయక్, గుగులోతు సైదులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మధిరను ముంచెత్తిన భారీ వర్షం

## గాలిదుమారంతో
## నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు
## నిలిచిపోయిన విద్యుత్ సరఫరా
## రోడ్లపై పారిన వరదనీరు

*మధిరరూరల్, జూన్ 13, ప్రభాతవార్త:*

మధిరలో గురువారం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండవేడిమితో ప్రజలు విలవిలలాడిపోయారు. సాయంత్రం నాలుగుగంటల సమయంలో ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో భారీ వర్షం







కురవడంతో ప్రజలు ఉపశమనం పొందారు. సుమారు గంటన్నరపాటు భారీ వర్షం కురిసింది. గాలిదుమారంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగి విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విద్యుత్ తీగెలపై చెట్టుకొమ్మలు పడటంతో విద్యుత్ సరఫరా నిల్చిపోయింది. మధిరలోని బ్రాహ్మణ బజార్‌లో



ఆళ్ల కృష్ణ ఇంటిపైభాగంలో ఉన్న వాటర్‌ట్యాంకు వద్ద పిడుగుపడటంతో వాటర్ ట్యాంకు పగిలిపోయింది. మధిరలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కారణంగా డ్రెయినేజీ నీరు ఏరులై పారింది. దీంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో అధికారులు తక్షణమే స్పందించి మరమ్మతులు చేపట్టారు. వైరా డీఈ కృష్ణ, ఏడీఈ అనురాధ



ఆధ్వర్యంలో సిబ్బంది మరమ్మతులు చేపట్టారు.

## గురుకుల పాఠశాల కోసం భవనాల పరిశీలన



*మధిరరూరల్, జూన్ 13, ప్రభాతవార్త:*

మధిరలో నూతనంగా మంజూరైన గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల ఏర్పాటు కోసం అవసరమైన భవనాలను గురువారం ఉమ్మడి ఖమ్మంజిల్లా ఆర్‌సీవో వెంకటేశ్వరరాజు పరిశీలించారు. మధిరలోని ప్రభుత్వ, ప్రైవేట్ భవనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏవో కె.నరేంద్ర, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, గణేష్, శ్రీను పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్యశిబిరం



*మధిరరూరల్, జూన్ 13, ప్రభాతవార్త:*

మధిర మునిసిపాలిటీ పరిధిలోని మడుపల్లిలో ఖమ్మం ఆరోగ్య హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మడుపల్లితోపాటు పరిసర గ్రామాల రోగులు వైద్యపరీక్షలు చేయించారు. మరో రెండురోజులపాటు ఈ శిబిరం కొనసాగుతుందని వైద్యులు తెలిపారు. శిబిరానికి వచ్చేరోగులు ఆధార్‌కార్డు, ఫోన్‌నెంబర్, పాత రిపోర్టులు తీసుకొని రావాలని సూచించారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## గోవిందాపురం(ఎల్)లో హెల్త్‌క్యాంపు



*బోనకల్, జూన్ 13, ప్రభాతవార్త*

మండలంలోని గోవిందాపురం(ఎల్) గ్రామంలో పిహెచ్‌సి ఆధ్వర్యంలో గురువారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. వర్షాకాలంలో నీరు, ఆహారం కలుషితం అయ్యే ప్రమాదం ఉందని, కాబట్టి నీటిని కాచి చల్లార్చి తాగాలని సూచించారు. ఆహారాన్ని ఎప్పటికపుడు సిద్ధం



చేసుకోవాలన్నారు. ఈ సీజన్‌లో మాంసాహారాలు, బయటి తినుబండారాలకు దూరంగా ఉండాలని, ఇంటి వద్ద తయారు చేసిన ఆహారాన్నే తీసుకోవాలన్నారు. కూరగాయలను శుభ్రమైన ఉప్పు నీటితో కడిగిన తర్వాత ఉపయోగించాలని సూచించారు. ఈ రోజు 115 గృహాల్లో సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో డయేరియా కేసులు నమోదు కాలేదు, ప్రజలందరూ ఆరోగ్య సిబ్బంది ఇచ్చే సూచనలు పాటించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ క్యాంపులో డా.కావ్య, సిహెచ్ఓ శ్రీనివాసరావు, సూపర్‌వైజర్ దానయ్య, ఎఎన్‌శ్రీం నవనీతమ్మ పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో రెండు పాడిగేదెల మృత్యువాత





*మధిరరూరల్, జూన్ 13, ప్రభాతవార్త:*

పిడుగుపాటుతో రెండు పాడి గేదెలు మృతిచెందిన సంఘటన గురువారం మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామంలోని గోసు నారాయణ, నంబూరి శ్రీనివాసరావుకు చెందిన పాడి గేదెలు పొలంలో మేత మేస్తుండగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ సమయంలో గేదెలపై పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతిచెందాయి. ఒక్కో గేదె విలువ రూ.లక్ష ఉంటుందని బాధిత రైతులు తెలిపారు. తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

*త్రిపురారం,13జూన్,ప్రభాతవార్త:*

మండల కేంద్రానికి చెందిన బైరం వెంకటేశ్వర్లు గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని ఏఎంసి మాజీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి సందర్శించి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బైరం కృష్ణ, డాల్ నర్సింహ, ఎల్లయ్య, శంకర్‌రెడ్డి, నర్సింహ, రవి, అశోక్, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే



ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త13:

పేద,మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో అన్నిమౌళిక వసతులను కలిస్తుంని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు.గురువారం ఇల్లందు పాడు ప్రభుత్వ పాఠశాలను దర్శించిన అయన విద్యార్థులతోముచ్చటించారు.విద్యార్థులకు అందించే స్కూల్ యునిఫామ్స్ ను గతంలో ఎన్నడు లేనివిధంగా పాఠశాల ప్రారంభం రోజున్నే అందించిన ఘనతకాంగ్రెస్ ప్రభుత్వానిది,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు.విద్యార్థులకు నాణ్యమైన మధ్యహన్న భోజనం సైతం ఇందించనున్నట్లు తెలిపారు.అయన వెంట మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,కౌన్సిలర్లు,నాయకులు,పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## జేకే కాలనీలో కోతులు,ఇతర సమస్యలను పరిష్కరించాలి



ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త13:

జేకే కాలనీ సింగరేణి క్వార్టర్స్‌లో కోతులు,కుక్కల బెడద విపరీతంగా పెరిగాయని,ఇంట్లో నుంచి బయటికి రావాలంటేనే భయం వేస్తుందనిచిన్నపిల్లలు మొదలుకోని పెద్దల వరకు కోతులు,కుక్కల దాటికి జంకుతున్నరని కాలనీ వాసులు గురువారం జీఎం జాన్ ఆనంద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్బంగ వీటితో పాటు స్థానికంగ కాలనీలో నెలకొన్న కొన్ని సమస్యలను అయన దృష్టికీ తీసుకోని వెళ్ళారు.దీన్ని పైస్పందించిన జీఎం సమస్యల పరిష్కరం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వినతి పత్రం అందజేసిన వారిలో గోచికొండ శ్రీదేవి,భాగ్యలక్ష్మి,విజయలక్ష్మి చోటిబి,నరసమ్మ ఉమా పాల్గొన్నారు.

## రాధక్క సేవలు మరువలేనివి



ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త13:

చంద్రపుల్లారెడ్డి సతీమణి రాధ ఆనారోగ్యంతో మృతిచెందటం పార్టీకి తీరనిలోటు అని ఎన్డీ నాయకులు అన్నారు.అమె మృతి సందర్భంగఎన్డీ కార్యాలయంలో నిర్వహించిన సంతాప సభలో పాల్గొని అమె చిత్రపఠానికి పూలమాల వేసి నివాళిలర్పించారు.పేద ప్రజల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిందన్నారు.పోలీసుల బెదిరింపులకు తల్గొకుండా వీరోచిత పోరాటం చేసిందన్నారు.ఇలాంటి నాయకురాలను కోల్పోవటం పార్టీకి నష్టం అన్నారు.ఈ కార్యక్రమంలో బానోత్ ఊక్లా,రాంసింగ్,కాంతారావు, సాంబ,గణేష్‌తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవెంకటాపురం రహదారిపై మట్టితో మరమ్మత్తులు



ఆళ్లపల్లి జూన్13 ప్రభాతవార్త:

మండల కేంద్రంనుండి పెద్దవెంకటాపురం వెళ్లే రహదారిపై ఈ మధ్య కురిసిన వర్షాలకు గుంతలమయంగా కావడంతో బాటసారలకు వహనదారులకు గమ్యం చేరడానికి ఆదివాసి ప్రజలు అనేక అవస్థలు పడుతుండటంతో అది గమనించిన ఎస్ఐ రతీష్ తన సిబ్బందితో రహదారిని పరిశీలించి గురువారం ఆ రహదారిపై పడిన గుంతలలో మట్టితో మరమత్తులు చేయించి వహనదారులకు త్వరగా గమ్యం చేరుకునేల మరమ్మత్తులు చేయడంతో ఆ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ నర్సింహారావు పాల్గోన్నారు.

## పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక సమావేశం



ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త13:

రానున్న వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకోని పట్టణ ప్రజలకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా చేపట్టాల్సిన అంశాలు,పనులపై మున్సిపల్ అదికారులతోమున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ,వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకోనిపారిశుధ్ధ్య పనుల్లో లేలాంటి అవాంతరాఉ తలేత్తకుండా చూడాలన్నారు.డ్రైనేజీలు,విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల ట్రింగ్,దోమల నివారణ,వీధి దీపాలను సరి చేయటం వంటి అంశాలతో పాటు పెండింగ్‌లో ఉన్న మిషన్‌భగీరథ పనులు తదితరు అంశాలపై సుదీర్ధగం చర్చించారు.ఈ సమావేశంలోమున్సిపల్ కమీషనర్, అధికారులు, సిబ్బందది పాల్గొన్నారు.

## చేనేతలకు చేయూత కరువు

### ...డిజిటల్ ప్రింట్ వస్త్రాలతో కుదేలవుతున్న చేనేత

*...జిల్లాలో అత్యధిక జియో ట్యాగులు చండూరు మండలంలోనే*

*..ఆదుకోని చేనేతమిత్ర త్రిఫ్ట్ పథకాలు*

*..నేతపై ఆసక్తి చూపని యువత*

*...ప్రభుత్వమే యారన్ డిపోలు ఏర్పాటు చేయాలి*

చండూరు,13జూన్,ప్రభాతవార్త:

మానవాళికి వస్త్రాన్ని అందించిన నేతన్న బతుకులు నేడు ఆధునిక యంత్రాలతో పోటీ పడలేక ఛిద్రమవుతున్నాయి.ముమన్నెల జెండా నేసిన చేనేతకు నేడు చేయూత కరువైందని నేతన్నలు మనోవేధనకు గురవుతున్నారు. చేనేత గొప్పదనం గురించి ఉపన్యసించే రాజకీయ నాయకులు వారి జీవితీఆలను బాగు చేసే బాధ్యతనుండి మాత్రం తప్పుకుంటున్నారని నేతన్నలు ఆగ్రహిస్తున్నారు. మగ్గాల శబ్దాలతో నాట్యమాడాల్సిన నేతన్నల విధులు చేతినిండా పనులు లేక నిశబ్దంతో రోధిస్తున్నాయి.ప్రభుత్వం ఆదుకోకపోతే భవిష్యత్తులో చేనేత వృత్తి శాశ్వతంగా కళ తప్పిపోయే ప్రమాదం ఉందని కలత చెందుతున్నారు.

**ఆధునిక యంత్రాలతో పోటీ పడలేక:**

ఉమ్మడి నల్లగొండ జిల్లా చండూరు డివిజన్‌లోనే సుమారు 2వేల మంది జియోట్యాగ్‌లు కలిగిన చేనేత కార్మికులు ఉండగా, సుమారు నాలుగైదు వేల మంది వరకు కార్మికులు ఈ పనిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు.వస్త్రాలను నేయడానికి ప్రభుత్వం గుంత మగ్గా స్థానంలో మర మగ్గాలు నేత కార్మికులకు కొంతమేర అందిస్తున్నప్పటికీ ఆధునిక టిజిటల్ ప్రింట్ యంత్రాలకు పోటీగా కార్మికులు పని చేయలేకపోతున్నారు.కార్మికులకు యమపాశంలా మారిన డిజిటన్ ప్రింట్ వస్త్రాల ఉత్పత్తిని నిలిపివేసేందు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## కాంగ్రేస్ ప్రభుత్వం కార్మికుల వేతనాలు పెంచాలి : ఐఎఫ్‌టియు



గుండాల, జూన్ 13 ప్రభాతవార్త :

కాంగ్రేస్ ప్రభుత్వం కార్మికుల వేతనాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి షేక్ యాకూబ్‌షావలి, సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్‌లు అన్నారు. మండలంలోని యాపలగడ్డ గ్రామంలో గురువారం ఐఎఫ్‌టియు 2వ మండల మహాసభ పాయం వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండుసార్లు అధికారంలో ఉన్నా కార్మికుల సమస్యలు పరిష్కరించలేదని ఆరోపించారు. దీంతో కార్మికులు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రస్తుత కాంగ్రేస్ ప్రభుత్వం గ్రామ పంచాయితీ, మిషన్ భగీరథ, భవన నిర్మాణం, ఆటోమోటార్ రంగం, హమాలీ, ఆశ, అంగన్‌వాడీ కార్మికుల జీతాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని హమాలీ కార్మికులకు సమగ్రమైన చట్టం రూపొందించాలని అన్నారు. ఈ మహాసభలో 12 రంగాలకు చెందినకార్మిక ప్రతినిధులు పాల్గొన్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్మికులపట్ల ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొమరం శాంతయ్య, పూనెం మంగయ్య. మొక్క నరి, మర్రి నాగేశ్, తాటి రవి, ఈసం నాగేశ్, పూనెం ప్రభాకర్, సనప సత్యం, గడ్డంనాగేశ్ పాల్గొన్నారు.

## పోడు భూముల ఆక్రమణలు వెంటనే నిలిపివేయాలి

గుండాల, జూన్ 13 ప్రభాతవార్త :

ఉమ్మడి ఉండాల మండలంలో ఎన్నో యేళ్ళుగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడుభూముల ఆక్రమణలు వెంటనే నిలిపి వేయాలని ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం (ఎఐటిఎఫ్) రాష్ట్ర నాయకులు ఈసం కృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 40 సంవత్సరాలుగా ఉమ్మడి గుండాల మండలంలో ఆదివాసీలు ఇతర ప్రజలు ఏజెన్సీ ప్రాతంలో పోడు భూములు సాగుచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని అనేక ఉద్యమాల ఫలితంగా 2006లో యుపిఏ ప్రభుత్వం అటవీహక్కుల చట్టం తీసుకువచ్చి కొంత మంది పోడు రైతులకు హక్కు పత్రాలు అందజేసారని తెలిపారు. అనంతరం బిఆర్‌యస్ ప్రభుత్వం 11 లక్షల పోడుసాగుదారులు దరఖాస్తు చేసుకోగా 4 లక్షల మంది రైతులకు పట్టాలు ఇచ్చారని పేర్కొన్నారు. అధికారంలోకి రాక ముందు ప్రస్తుత కాంగ్రేస్ ప్రభుత్వం పోడుభూములకు పట్టాలు అందజేస్తామని రైతులకు హామీ ఇచ్చిందని తెలిపారు. అధికారంలోకి వచ్చినప్పటికీ కాంగ్రేస్ ప్రభుత్వం హాయాంలో సైతం ఆళ్ళపల్లి మండలంలోని పెద్ద వెంకటాపురం, గుండాల మండలంలోని కాచనపల్లి గ్రామంలో పోడురైతులు సాగు చేసుకుంటున్న భూముల్లో ట్రెంచ్‌లు కొట్టడం సరైంది కాదని పాలక ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని లేనియెడల ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం ఆధ్వర్యంలో అటు పార్టీలకు, ఇటు కుల సంఘాలకు అతీతంగా అందరినీ కలుపుకొని పెద్దఎత్తున ఉద్యమాలు చేయవలసి వస్తుందని ప్రభుత్వాలకు హెచ్చరికలు జారీ చేసారు.

## వ్యాధులపట్ల జాగ్రత్త వహించాలి

నూతనకల్,13జూన్,ప్రభాతవార్త:

వర్షాకాలంలో సంక్రమించే వ్యాధులపట్ల జాగ్రత్త వహించాలని ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. గురువారం పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడి టీచర్లు,వైద్య సిబ్బందితో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ,మురికి కాలువలలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని,నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్తలు వహించాలని కోరారు.

# పామాయిల్ పరిశోధన, శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయాలి



**దమ్మపేట, జూన్ 13 ప్రభాతవార్త:** అశ్వారావుపేట కేంద్రంగా ఆయిల్ ఫామ్ పరిశోధన, బోధన, రైతులకు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట జోన్ ఆయిల్ ఫామ్ గ్రోవర్స్ సొసైటీ రైతు నాయకులు నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు వినతిపత్రం అందజేశారు. గురువారం మండలంలోని గండుగులపల్లిలో ఎమ్మెల్యే జారెను కలుసుకున్న నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పామాయిల్ పంట అన్ని జిల్లాల్లో వేగంగా విస్తరిస్తుందని కావున దీనికి అనుగుణంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. పామాయిల్ సాగులో భవిష్యత్‌లో రైతులకు, పరిశ్రమలకు ఇబ్బందులు తలెత్తకుండా మన రాష్ట్రంలో అత్యధిక ఏరియా సాగులో ఉన్న ఈ ప్రాంతంలో వ్యవసాయ కళాశాలకు అనుబంధంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కళాశాలకు 400ల ఎకరాల భూమి, నీటి లభ్యత, అనుకూల నేల, నర్సరీలు, పరిశ్రమలు అన్ని వనరులు పుష్కలంగా అందుబాటులో ఉన్నాయని వివరించారు. అంతే కాకుండా పామాయిల్ రైతులకు సాగులో అనేక ఇబ్బందులు తలెత్తుతున్న క్రమంలో ముఖ్యంగా రైతుకు సపోర్టుగా నిలిచే అనుభవం కలిగిన సిబ్బంది కొరత, అత్యంత కీలకమైన గెలల కోతకు నైపుణ్యం కలిగిన కూలీల కొరత ఇలా అనేక సమస్యల పరిష్కారానికి ఇది దోహదపడుతుందన్నారు. గెలల ధర 50శాతానికి పైగా పడిపోయిన నేపధ్యంలో మీరు జోక్యం చేసుకొని కేంద్ర ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపడానికి రాష్ట్ర ప్రభుత్వంతోనూ, ఆయిల్‌ఫెడ్ తోనూ సంప్రదించాలని జారెను కోరారు. ప్రోత్సాహక సబ్సిడీ అందేలా చూడాలని, అధికారులతో రైతులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, క్రూడ్ ఆయిల్, గింజలలో రైతుకు ఇస్తున్న వాటాతో పాటు ఇతర ఉప ఉత ్పత్తులలో కూడా రైతుకు న్యాయబద్ధమైన వాటా దక్కేలా చూడాలని కోరారు. రైతులతో సమావేశాలు ఏర్పాటు మీ సమక్షంలో జరిగే చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొక్కెరపాటి పుల్లయ్య, రాంబాబు తదితరులు

## వైభవంగా కొర్రాజుల జాతర

**అశ్వారావుపేట రూరల్, జూన్ 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గుర్రాలచెరువు గ్రామంలో చిన్నా కొర్రాజుల స్వామి జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. గురువారం గ్రామస్థులందరూ నీటి బిందెలతో కొర్రాజుల స్వామివద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. పలువురు మొక్కుబడులు చెల్లించుకున్నారు.



## అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు అందుకున్న గాయకురాలు మాలతి



**ఖమ్మం కల్చరల్, జూన్ 13, ప్రభాతవార్త:** ఇటీవలే స్వరమధురిమ కల్చరల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో భక్తరామదాసు కళాక్షేత్రంలో రెండు రోజుల పాటు ఖమ్మంలో నిర్వహించిన 32 మంది గాయకులతో 32గంటల పాటు నిర్విరామంగా 400కు పైగా పాటలు గీతాలాపన చేసి జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్, వండర్‌బుక్స్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లు అందుకున్న వంజా మాలతి నాయుడుకు పలువురు అభినందనలు తెలుపుతూ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాలతి నాయుడు మాట్లాడుతూ హైద్రాబాద్‌లో నిర్వహించిన త్యాగరాయ గాన సభతో తన మొట్ట మొదటి గాన ప్రస్థానం మొదలైందని ఆనాటి నుండి ఈనాటి వరకు వివిధ సంస్థల నుండి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో ఆవార్డులు, పురస్కారాలు ప్రశంసపత్రాలు అందుకున్నానని వారు అన్నారు. విజయవాడ, గుంటూరు, ఒంగోలు, కరీంనగర్, ఖమ్మం వీటితోపాటు మరికొన్ని జిల్లాలో తన గాన స్వరాన్ని వినిపించానని, తన గాన స్వరానికి విశిష్ట స్పందన లభిస్తుందని వారు పేర్కొన్నారు. తనను ఒక గాయనిగా నిలబెట్టడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## న్యాయసేవా సంస్థలో నియామకాలు పూర్తి



**ఖమ్మం లీగల్, జూన్ 13, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్న లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టంలో వివిధ పోస్టుల కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తి నిమిత్తం నిర్వహించిన పరీక్షలు పూర్తయ్యాయి. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ అధ్యక్షతన మొదటి అదనపు జిల్లా జడ్జ్ కె.ఉమాదేవి, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జ్ కెవి చంద్రశేఖర్ రావులతో కూడిన కమిటీ అభ్యర్దులకి నిపుణత్వ పరీక్షలునిర్వహించి తదనంతరం ఇంటర్యూలు నిర్వహించారు. ప్రక్రియ ఆసాంతం పారదర్శకంగా నిర్వహించిన జిల్లా న్యాయమూర్తి జి.రాజగోపాల్ ఏ రోజుకి ఆరోజే ఫలితాలు ప్రకటించి నియామక ఉత్తర్వులు అభ్యర్దులకు జారీ చేశారు. ఆఫీస్ క్లర్క్‌గా జి.రాజ్‌కుమార్, డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా కె.పద్మజ, ఆఫీస్ ప్యూన్‌గా సిహెచ్ రమేష్‌లకు నియామక పత్రాలు అందజేశారు.

# సిగ్నల్ ట్యాంపరింగ్ చేసి రైళ్లల్లో దొంగతనం

**పద్మావతి, బీజాపూర్ ఎక్స్‌ప్రెస్‌లో ఘటన**
**ప్రయాణీకుల దగ్గర బంగారం లాగేసుకున్న దొంగలు**

**చింతకాని, జూన్ 13, ప్రభాతవార్త :** ఖమ్మం జిల్లా చింతకాని మండలంలోని 110 గేట్ సమీపంలో ఉన్న సిగ్నల్‌ను ట్యాంపరింగ్ చేసి వరుసగా 2రైళ్ళలో దొంగలు దోపిడీకి పాల్పడిన ఘటన బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.... సికింద్రాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్ళే పద్మావతి ఎక్స్‌ప్రెస్ ట్రైన్ వస్తున్న సందర్భంలో దొంగలు పథకం ప్రకారం లైన్ సిగ్నల్ ట్యాపంరింగ్ చేసి ట్రైన్ ఆపడం జరిగిందని, ఆగిన వెంటనే ట్రైన్‌లోకి దొంగలు ప్రవేశించి ప్రయాణీకుల మెడలో ఉన్నటువంటి బంగారు ఆభరణాలు లాగేసుకుని పారిపోయారని వారు తెలిపారు. అంతే కాకుండా విజయవాడ నుంచి సికింద్రాబాద్ వైపు వచ్చే మరొక బీజాపూర్ ఎక్స్‌ప్రెస్ కూడా సిగ్నల్ దగ్గరనే ట్రైన్ ఆపి ఇదే తరహాలో దొంగలు బ్యాగులతో పాటు బంగారాన్ని దొంగిలించారని వారు తెలిపారు. ఈ ఘటన సమయంలో ప్రయాణీకులు అప్రమత్తమై డయల్ 100కి కాల్ చేసి సమాచారం ఇవ్వడంతో అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. కానీ ఎక్కడ దొంగల



ఆచూకీ దొరకకపోవడంతో రైల్వే ఎస్పీ సలీమా , వైరా ఏసీపీ రెహమాన్, వైరా సర్కిల్ ఇన్స్పెక్టర్ సాగర్, చింతకాని ఎస్ఐ నాగులమీరాల ఆధ్వర్యంలో క్లూస్ టీమ్స్ రంగంలోకి దింపి గురువారం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనకు పాల్పడిన దొంగలు మహారాష్ట్రకు చెందిన వారై ఉంటారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని వారు తెలిపారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## కొత్వాలను అభినందించిన తుమ్మల



**దమ్మపేట రూరల్ ,జూన్ 13 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యవసాయ ,సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం గండుగులపల్లిలోని తన నివాసంలో డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావును శాలువాతో సన్మానించారు. పాల్వంచ పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొత్వాలను తీసుకొని మంత్రి తుమ్మల నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సహకార మర్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా పాల్వంచ పట్టణానికి చెందిన కొత్వాల శ్రీనివాసరావు నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. డిసిఎంఎస్ అభివృద్ధికి కృషి చేయాలని, రైతులందరికీ అన్ని సమయాలలో సరైన సబ్సిడీ ఎరువులు, విత్తనాలు తదితర ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్‌పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, పాల్వంచ మండల కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలి

**దమ్మపేట,ఏజెన్సీ,జూన్,13,ప్రభాతవార్త** ;మండల కేంద్రమైన దమ్మపేటలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలని దమ్మపేట మండల జనసేన పార్టీ అధ్యక్షుడు ఎస్.కె.రహీం అన్నారు.గురువారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ మండల కేంద్రనికి చుట్టూ ప్రక్కల గ్రామలనుంచి వివిధ వ్యాపార అవసరాల నిమిత్తం విచ్చేసే ప్రజానికనికి ముఖ్యంగా మహిళలకు మండల కేంద్రంలో టాయిలెట్స్ లేక పొవటం వలన ఇబ్బందీ పడుతున్నారు.తక్షణమే టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలన్నారు.గత ప్రభుత్వంలోనే నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తామని అనాటి పాలకులు చెప్పినా అవి కార్యరూపం దాల్చలేదని నేటి ఈ ప్రభుత్వంలోని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక దృష్టి నిలిపి మండల కేంద్రమైన దమ్మపేటలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం చేపట్టి ప్రజా అవసరాలు తీర్చాలని కోరారు.

## దబ్బతోగులో ఆరోగ్యశిబిరం



**అశ్వారావుపేట రూరల్, జూన్ 13 ప్రభాతవార్త:** అశ్వారావుపేట ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మండల పరిధిలోని దబ్బతోగు గ్రామంలో బుధవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి కృష్ణ దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో 32 మందికి సాధారణ, చిరు వ్యాధులకు చికిత్స అందేజేసి మందులు అందజేశారు. అనంతరం వైద్యాధికారి ప్రజలకు పలు ఆరోగ్య సూచనలు చేశారు. రానున్నది వర్షాకాలం నేపధ్యంలో ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. దోమలు పెరగకుండా చేయడానికి ఇంటి పరిశరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది సావిత్రి, రవి, ఆశా కార్యకర్త బుల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.

వార్త



## తామర చెరువులో

# అవినీతి వూట!




మొదటి పేజీ తరువాయి

ఈ చెరువు పట్టణ సమీపంలో ఉండటంతో అప్పటి ప్రభుత్వం ప్రజలకు ఆహ్లాదకర వాతావరణంతో చక్కటి ఫ్రీడమ్ పార్కుగా తీర్చి దిద్దుదామని నాటి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య రూ. 3 కోట్లు మంజూరు చేశారు. ఏ లక్ష్యం కోసమైతే ఈ నిధులు నాటి పాలకులు మంజూరు చేశారో అట్టి పనులతో ఈ పార్కును సుందరంగా తీర్చి ప్రజలకు పది కాలాలపాటు ఈ పార్కు ఉపయోగపడాల్సి ఉంది. కానీ ఈ పనుల్లో ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలోపం కారణంగా గుత్తేదారే అంతా తానై ఇష్టారాజ్యంగా పనులు చేపట్టడంతో పార్కులో వాడిన టైల్స్ మరియు మిగతా సిమెంట్ పనుల్లో నాణ్యత లోపించడంతో దీర్ఘకాలికంగా ఉండాల్సింది అణతి కాలంలోనే నాణ్యత లోపించిన పనులు కారణంగా టైల్స్ మిగతా పనులన్నీ దెబ్బతిని బయటపడుతున్నాయని వీటిపై గ్రామస్తులు ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్‌కు, ఉన్నతాధికారులు ఫిర్యాదు చేయడం జరిగింది. పట్టణ పరిధిలోనే కోట్లాది రూపాయల నిధులతో జరుగుతున్న ఈ పనులకు సంబంధిత ఇంజనీరింగ్ అధికారు ల పర్యవేక్షణ కొరవడితే బయట గ్రామాల్లో జరిగే పనుల పర్యవేక్షణ ఇంక చెప్పనక్కరలేదని తెలుస్తుంది. కోటత్లాది రూపాయల ప్రజా ధనాన్ని గుత్తేదారు ఈ పార్కు పేరుతో నాసిరంగా పనులు చేసి స్వాహా చేశారని గ్రామస్థుల గగ్గో పెడుతున్నారు.

**చెరువు పూడిక పేరుతో కోట్లు స్వాహా :**

తామర చెరువు లోతట్టు పూడిక (మట్టి) తీయడం కోసం రూపాయల మేర ఖర్చు చేసినట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. పూడిక తీయడం కేవలం వేసవి కాలంలోనే మూడు సీజనల్‌లలో తీయడానికి కోటి రూపాయల మేర ఖర్చు చేశారంటే నీటితో నిండి గోతుల్లో ఎంత అవినీతి జరిగిందో బయట టైల్స్ ఇతర పనుల్లో చేసి చెబుతుందని ప్రజలు అంటున్నారు. ఇవే కాక చెరువు కట్ట వెడల్పు, వైపు కట్ట వెడల్పు, తూము, అలుగు కట్టడాలు స్టెప్స్ కట్టడం, బతు గాడ్స్ రెండు, రిటర్నింగ్ వాల్స్ తదితర సిమెంట్ పనుల్లో గుత్తే ఇష్టారాజ్యంగా చేసిన పనుల్లో దొంగతనంగా చేశారని, అట్టి ప దారుణంగా ఉన్నాయని ప్రజల నుండి తీవ్ర ఆరోపణలు వస్తున్నా సుందరంగా ఫ్రీడమ్ పార్కు ఆవరణలో అమర్చిన టైల్స్ సిమెం అమర్చాల్సి ఉండగా, గుత్తేదారు మట్టితో అమర్చడం వల్ల టైల్స్ దారుణంగా లేచి పోతున్నాయని దీర్ఘకాలికంగా ఉండాల్సిన ఈ పన తక్కువ కాలంలోనే లేచి పోతున్నాయని ఈ పనుల తీరు పట్ల తీ ఆరోణలు వస్తున్నాయి . ఈ టైల్స్ మరియు మిగతా పనులు తూతూ మంత్రంగా చేసి గుత్తేదారు నిధులు స్వాహా చేశాడని ప్రజలు ఫిర్యాదు మేరకు విజిలెన్స్ శాఖ ద్వారా ధర్యాప్తు చేయించి బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే డా. మట్టా దయానంద్‌లు తెలిపారు. ప్రడమ పార్కు పనుల్లో నాణ్యత కొరవడిందని ఫిర్యాదుల విషయమై ఐబి డీఈ వెంకటే టైల్స్ విషయంలో వాగు మట్టి వాడినట్లుందని వీటికి కేవలం రూ. 10 ఖర్చు చేశామని, మరలా పనులు గుత్తేదారుతో చేయిస్తామని అన్నారు. ఉన్నాయని, ఫిర్యాదులను డీఈ వెంకటేశ్వర్లు కొట్టి పారేశారు.

## రూ.300 కోట్ల

# సాగుభూములకు మోక్షం

### రెవెన్యూ-అటవీ శాఖల సంఘర్షణ



మొదటి పేజీ తరువాయి

ఇందాక చెప్పినట్లు 3వేల ఎకరాలకు పైగా సాగుభూమి కన్నాయగూడెం పరిసరాల్లో సిరులు పండిస్తున్నది. సంతృప్తికర భూగర్భ జలాలకు తోడు, సారవంతమైన ఎర్రచెక్కు నేలలవి. ఇందులో ఈ ప్రాంతానికి సరిహద్దుగా గల పాత పశ్చిమగోదావరి జిల్లాలోని అనేక గ్రామాల వారు 7దశాబ్దాల కాలానికి పైగా వీటిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఐతే సర్వే నెంబర్:152లో గల ఇంతపెద్ద ఆస్తి రెవెన్యూ-అటవీశాఖల మధ్యన సంఘర్షణ కారణంగా పొజిషన్‌లో ఉన్న రైతులెవరికీ రెవెన్యూ రికార్డు లేదు. కాకపోతే ఇందులో 80శాతానికి పైగా కాస్తుకాలం లో మాత్రమే వారి పేర్లు కొనసాగుతున్నట్లు తెలుస్తున్నది. ఈ భూభాగం మాదంటే మాదంటూ ఇన్నేళ్ళూ ఆ రెండు కీలక ప్రభుత్వ శాఖలు పరస్పరం వాదించుకుంటూ సమస్యని తెగనివ్వలేదు. ఈమధ్యలో ఎన్నో ప్రభుత్వాలు మారాయి. చివరికి రాష్ట్రమే రెండు ముక్కలైంది తప్ప, వివాద పరిష్కారానికి మార్గం కనిపించలేదు. బాధితరైతులంతా కనపడ్డ జ్ఞప్తులు ఇవ్వడం, అవి బుట్టదఖలు కావడం ఓ ఫార్స్‌గా మారింది. లో హక్కులు లేకపోవడంతో ఏ తరహా రుణసాయానికీ వీళ్ళు క అవస్థలు పడుతున్నారు. ఇలాంటి దశలో బహుశా ఏణ్ణార్థక్రితం పేట తహశీల్దార్ ఈ ఫైళ్ళు దులిపారు. పూర్వాపరాలన్నీ ంకషంగా అధ్యయనం చేసి, ఇదంతా రెవెన్యూ భూమేనని, అటవీశాఖకు ఎలాంటి సంబంధం లేదని ఒక నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది. బహుశా ఉన్నతస్థాయి ఆదేశాలమేరకే ఆయన ఈ పని చేసి ఉండవచ్చు. అయినా ఎందుకో ప్రభుత్వం నుంచి ఉలుకూ పలుకూ లేదు. ఫైల్ మూలన పడ్డట్టే అనుకున్నారంతా. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ప్రస్తుత స్థితిలో, ఈ విషయంలో మళ్ళీ కదలిక వచ్చింది. చాలా పెద్దస్థాయిలో పావులు కదిలినట్లు రాజధాని వర్గాల సమాచారం. దీంతో మళ్ళీ పాత నివేదికనే కొత్తగా సిద్ధంచేసి ప్రభుత్వానికి పంపారట. ఆంధ్రాకు చెందిన ప్రముఖులు ఈవిషయంలో హైలెవెల్ పైరవీలు చేసిన ఫలితంగా, సెక్రటేరియట్ నిద్రలేచిందంటున్నారు. ఉన్నతస్థాయి రెవెన్యూ ఇలా ఎంత తేరుకున్నా, ఇందులో చాలా ప్రాక్టికల్ సమస్యలున్నాయి. కాస్తులో పేర్లున్న వారిలో చాలామంది, మారుబేరాలకు తమ చేతుల్లోని భూములను ఇతరులకు విక్రయించినట్లు చెబుతున్నారు. ఒకవేళ ఎంజాయ్‌మెంట్ సర్వే కనుక చేపడితే, అనుభవంలో ఉన్న రైతులకు రెవెన్యూ రికార్డులు ఇవ్వడానికి 1/70 నిబంధనలు ఖచ్చితంగా అడ్డువస్తాయి. చూద్దాం ఇప్పటికైతే ఉన్న సమాచారమిది. నిజంగా అనుకున్నది అనుకున్నట్లుగా జరిగి, దాని అమలుకి విడుదలయ్యే విధివిధానాల ప్రాతిపదికన తత్తిమా విషయాలుమాట్లాడుకోవచ్చు.

# చీకటి నింపిన గృహజ్యోతి..!

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ విద్యుత్‌శాఖలో కాంట్రాక్టు బిల్లు కలెక్టర్లుగా పనిచేస్తున్న వారు వారిని ఆర్టిజన్‌లుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఏపిఎస్ఈబి సంస్థ ఉన్న నాటి నుంచి పనిచేసుకుంటూ వస్తున్న ఈ చిరు కాంట్రాక్టు ఉద్యోగులు చాలి చాలనీ జీతాలతో నానా అవస్థలు పడుతున్నారు. మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్న వీరికి ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు లేవు. విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు రెండు పిఆర్సీలు, అమలైనప్పటికి వీరికి ఇచ్చే పీస్ రేటులో పైసా కూడా పెరగలేదు. వీరికి ప్రభుత్వం విద్యుత్‌శాఖ డబ్బు చెల్లించే విధానం పిఆర్ అంటే పేమెంట్ రిసిప్ట్ విద్యుత్ వినియోగదారుల నుంచి బిల్లు వసూలు చేసి ఒక రశీదు తెంచితే పల్లె ప్రాంతంలోనైతే రెండు రూపాయల 75పైసలు చెల్లిస్తారు. అదే పట్టణ ప్రాంతంలోనైతే కేవలం రెండు రూపాయలు మాత్రమే చెల్లిస్తారు. ఆ విధంగా చెల్లించినప్పటికి వారికి గృహజ్యోతి అమలుకు ముందు ఒక్కొక్కరికి కనీసం నెలకు రూ.10000 నుంచి 15వేల రూపాయల ఆదాయం వచ్చేది కానీ గృహజ్యోతి అమల్లోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు ప్రతి గ్రామంలోనూ జీరో బిల్లులే వస్తున్నాయి. దాంతో బిల్లు కలెక్టర్ల పరిస్థితి అత్యంత దయనీయంగా తయారైంది. సొంతఖర్చులతో ఆ గ్రామాలకు వెళ్లి బిల్లులు వసూళ్లకు తిరిగితే నెలకు ప్రస్తుతం వారికి వచ్చే ఆదాయం రెండువేలకు మించటం లేదని వారు వాపోతున్నారు. పట్టణ ప్రాంతంలో వారి పరిస్థితి కూడా ఇంతకంటే కొంచెం మెరుగ్గా మూడు వేల రూపాయలు అపైన వస్తున్నట్లు తెలిపారు.గతంలో ఒక్కో గ్రామంలో 200 నుంచి 300 బిల్లులు వచ్చేవని గృహజ్యోతి తర్వాత 30నుంచి 50 బిల్లులు తెంచగలిగితే అదే గొప్ప అనే పరిస్థితి ఏర్పడిందని వారు పేర్కొంటున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 75మంది బిల్లు కలెక్టర్లుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తుండగా రాష్ట్ర వ్యాప్తంగా వీరి సంఖ్య 650మందిగా ఉంది. వీరిలో దాదాపు సగం మంది రిటైర్మెంట్‌కి దగ్గరలో ఉన్నారు. వారి పరిస్థితిని గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న కెసిఆర్‌తో సహా మంత్రులకు అనేకమార్లు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని వారు చెబుతున్నారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత గృహజ్యోతితో తమ జీవితాలు మరింత దుర్భరంగా మారాయని దీనిపై స్పందించి తమను అర్టిజన్లుగా గుర్తించి పిఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించి కనీస వేతనాలు ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతి పత్రాలు అందజేసినట్లు వారు తెలిపారు. ఆర్థికంగా వారు ఎదుర్కొంటున్న దయనీయ పరిస్థితిని సానుభూతితో పరిశీలించి తమకు న్యాయం చేయాలని ఈ చిరు ఉద్యోగులు కోరుతున్నారు.






# స్కూల్ బస్సులు కండీషన్‌లో ఉండాలి

**- అన్ని బస్సుల డ్రైవర్లు బాధ్యతాయుతంగా నడపాలి**

**- స్కూల్‌బస్సుల డ్రైవర్లకు అవగాహన సదస్సులో కొత్తగూడెం ఇన్‌చార్జి డీటీవో తోట కిషన్‌రావు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 13 :*

స్కూలు బస్సులన్నీ కండీషన్‌లో ఉండాలని, ప్రతి స్కూల్ బస్సు డ్రైవరు బాధ్యతాయుతంగా నడపాలని కొత్తగూడెం ఇన్‌చార్జి డీటీవో, భద్రాచలం ఎంవీఐ తోట కిషన్‌రావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండల కేంద్రంలోని వలు స్కూలు, కళాశాలల



బస్సులను తనిఖీ చేసి ఫిట్‌నెస్‌ను పరిశీలించారు. అనంతరం విద్యాసంస్థల బస్సు డ్రైవర్లకు అవగాహన సదస్సు ఏర్పాటుచేసి మాట్లాడారు. డ్రైవర్లు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, విధి నిర్వహణలో మద్యం సేవించరాదన్నారు. బస్సు నడిపే సమయంలో డ్రైవర్లు సెల్‌ఫోన్ మాట్లాడవద్దన్నారు. తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలకు లోబడే బస్సులు నడపాలని, ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. అన్ని బస్సులు కండీషన్‌లో ఉండే విధంగా యాజమాన్యాలు చూసుకోవాలని, ఫిట్‌నెస్ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. బస్సులకు మరమ్మతులు వస్తే వెంటనే గుర్తించి యజమానులకు తెలియజేయాల్సిన బాధ్యత డ్రైవర్లపై ఉందన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎంవీఐ తోట కిషన్‌రావు, విద్యాసంస్థల యజమానులు, నిర్వాహకులు యూసఫ్‌షరీఫ్, శ్రీనివాసరావు, ఐజాక్‌థామస్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు గుర్తింపు పత్రాలు అందజేయాలి

**- మణుగూరు ఏరియా సీఐటీయూ బ్రాంచి సెక్రెటరీ వి.వెంకటరత్నం**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 13 :*



సింగరేణి సంస్థ యాజమాన్యం గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిచిన సంఘాలకు గుర్తింపు, ప్రాతినిధ్య గుర్తింపు పత్రాలు అందజేయాలని మణుగూరు ఏరియా సీఐటీయూ బ్రాంచి సెక్రెటరీ వి.వెంకటరత్నం అన్నారు. ఆయన గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన బ్రాంచి నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఇప్పటికే 6 నెలలు అవుతున్నా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు గుర్తింపు పత్రాలు జారీ చేయలేదన్నారు. సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం ఎక్కువైందని విమర్శించారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి వెంటనే గుర్తింపు పత్రాలు ఇవ్వాలన్నారు. గెలిచిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యంతో కుమ్మక్కై రెండేళ్ల కాలాన్ని నాలుగేళ్ల పెంచుకోవాలని చూస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో టీపీఎంవీ.ప్రసాద్, లక్ష్మణరావు, ఈశ్వరరావు, రామ్మూర్తి, బుచ్చిరెడ్డి, విల్సన్‌రాజు, ప్రభాకర్‌రావు, బొల్లం రాజు, భిక్షపతి, సుమన్, శ్రీకాంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు రైల్వేస్టేషన్ రోడ్డుకు వీధిలైట్లు ఏర్పాటుచేయాలి

**- మణుగూరు ఏరియా ఇంజనీరుకు ఐఎఫ్‌టీయూ నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 13 :*



మణుగూరు రైల్వేస్టేషన్‌కు వెళ్లే రహదారికి ఇరువైపులా వీధిలైట్లు ఏర్పాటుచేయాలని కోరుతూ గురువారం ఏరియా ఐఎఫ్‌టీయూ నాయకులు ఎస్డీ. నాసర్‌పాషా ఆధ్వర్యంలో ఏరియా ఇంజనీరు ఎం.నర్సిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. రైల్వేస్టేషన్ రోడ్డులో వీధిలైట్లు వెలగకపోవడంతో ట్రైన్ ప్రయాణికులతో పాటు కొత్తపద్మగూడెం, రాయన్నపేట గ్రామాల ప్రజలు రాత్రి వేళల్లో ఇబ్బందులు పడుతున్నారన్నారు. యాజమాన్యం వీధిలైట్లు ఏర్పాటుచేసి ఆకతాయిలు వాటిని పగలగొట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ ఏరియా అధ్యక్షులు మంగీలాల్ పాల్గొన్నారు.

## 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**- ముగ్గురిపై కేసు నమోదు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 13 :*

మండలంలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని మణుగూరు పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం తెల్లవారు జామున మణుగూరు పట్టణంలోని శివలింగాపురం నుంచి చింతూరుకు ఒక వాహనంలో 32 బ్యాగులలో సుమారు 15క్వింటాళ్ల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న అశ్వాపురం మండలానికి చెందిన దాసరి రాము, బద్దం శ్రీను, బదేపూడి సతీష్ అనే ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదుచేసినట్లు తెలిపారు.

## గ్యాస్ డోర్ డెలివరీ పేరుతో డబ్బు వసూళ్లను అరికట్టాలి

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ ఇన్‌చార్జి నాగెల్లి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 13 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గ్యాస్ డోర్ డెలివరీ పేరుతో చేస్తున్న డబ్బు వసూళ్ల దోపిడీని అరికట్టాలని ఏరియా టీబీజీకేఎస్ ఇన్‌చార్జి నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. గ్యాస్ డోర్ డెలివరీ కొరకు కార్మిక నివాసాలకు వచ్చే వాహనాలకు సాంకేతికతతో కూడిన క్యూఆర్ కోడ్ స్కాన్ మిషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఎవరైతే గ్యాస్ డెలివరీ టెండర్ దక్కించుకున్నారో వారు గ్యాస్ డెలివరీ సమయంలో యాజమాన్యం నిర్దేశించిన నిబంధనలను అతిక్రమించి డెలివరీ కోసం డబ్బును వసూళ్లు చేస్తున్నారన్నారు. గ్యాస్ గోడౌన్ నుంచి 5 కిలోమీటర్ల వరకు ఉచితంగా డోర్‌డెలివరీ చేయాలన్న నిబంధన ఉన్నప్పటికీ, ఆ నిబంధనలు పాటించడం లేదన్నారు. ప్రతి గ్యాస్‌బండ డెలివరీకి రూ.50 నుంచి రూ.70 వరకు అదనంగా డబ్బు వసూలు చేస్తున్నారన్నారు. ఏరియా అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి గ్యాస్ డోర్‌డెలివరీ పేరుతో చేస్తున్న డబ్బు వసూళ్లను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి

**- అభివృద్ధికి అవసరమైన కొత్తప్రతిపాదనలు తయారుచేయాలి**

**- మణుగూరు మున్సిపాలిటీ అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 13 :*



మణుగూరు మున్సిపాలిటీని అన్నిరకాలుగా అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ప్రజాభవన్(ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో మున్సిపాలిటీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలో జరిగిన, జరుగుతున్న పనులు వివరాలతో పాటు కొత్తప్రతిపాదనల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధితో పాటు పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు ప్రాముఖ్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. సమస్యలపై ప్రజలు అందజేసిన వినతులపై వెంటనే స్పందించాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీని అభివృద్ధి చేసేందుకు తన వంతు సహాయసహకారాలు పూర్తిగా ఉంటాయని అన్నారు. అభివృద్ధికి అవసరమైన కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, మున్సిపాలిటీ ఏఈ సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*అశ్వాపురం,జూన్13,ప్రభాతవార్త.*

మండలంలోని మిట్టగూడెం విద్యుత్ ఫీడర్ మరమ్మతులు చేపడుతున్న నేపథ్యంలో నేడు (శుక్రవారం)ఫీడర్ పరిధిలోని మిట్టగూడెం కళ్యాణపురం గోపాలపురం పిచ్చుకలతండా పాయం మంగయ్యగుంపు జగ్గారం మంచికంటినగర్ గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ శ్రీనివాస్ తెలిపారు. వినియోగదారులు విద్యుత్ అంతరాయానికి సహకరించాలని కోరారు.

## కేంద్రమంత్రులను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ముస్కు

*అశ్వాపురం,జూన్13,ప్రభాతవార్త.*



కేంద్ర మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పార్లమెంటు సభ్యులు బొగ్గు గనుల శాఖామంత్రి కిషన్‌రెడ్డిని హోంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్‌కుమార్‌ను గురువారం న్యూఢిల్లీలో రాష్ట్ర బీజేపీ నాయకులు మహబూబాబాద్ పార్లమెంటు కన్వీనర్ మండల వాస్తవ్యులు ముస్కు శ్రీనివాసరెడ్డి మహబూబాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు యలమంచిలి వెంకటేశ్వరరావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## కేంద్రమంత్రులకు అధికార ప్రతినిధి అభినందనలు

*భూపాలపల్లి, జూన్13, ప్రభాతవార్త*

డిల్లీలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా జి కిషన్‌రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ పదవి బాధ్యతలు చేపట్టగా మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్, ఎంఎల్ఏ రాజాసింగ్‌తో కలిసి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డిసత్యపాల్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ బడిబాట... చిన్నారుల జీవితానికి పూలబాట



*కొత్తగూడెం టౌన్, జూన్ 13 - ప్రభాతవార్త:*

అంగన్‌వాడీ బడిబాట... చిన్నారుల జీవితానికి పూలబాట అని 25వ వార్డు కౌన్సిలర్ సాహేరా బేగం అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని గాజులరాజం బస్తీ 5,6,7 సెంటర్ల ఆధ్వర్యంలో గురువారం అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, తమ పిల్లలను చేర్పించాలని అన్నారు. అంగన్‌వాడీలో చిన్నారులకు మానసిక, శారీరక వృద్ధి, వ్యాధి నిరోధక టీకాలు, ఆరోగ్య పరీక్షలు, పౌష్టికాహారం, ఆట పాటలతో కూడిన విద్యా, సామూహిక అక్షరాభ్యాసాలు, పాలు, గుడ్లు, ఒక పూట సంపూర్ణ ఆహారం, అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శారద, టీచర్లు పద్మ, శైలజ, రాజకుమారి, ఆయాలు, ఆర్‌పీ రాజకుమారి, అనూష పాల్గొన్నారు.

## మాకు పరీక్ష వద్దు... వెంటనే ఈ విధానం రద్దు చేయాలి...

**- 33 ఏళ్ల అనుభవానికి మించిన చదువు ఉంటుందా.?**

**- కలెక్టరేట్ ఎదుట ఆశావర్కర్ల భారీ ధర్నా**



*కొత్తగూడెం టౌన్, జూన్ 13 - ప్రభాతవార్త:*

సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట గురువారం ధర్నా చేశారు. వర్కర్లకు పరీక్ష పెట్టి వారి ఉపాధిని దెబ్బతీసే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు భారీ ఎత్తున తరలివచ్చి కలెక్టరేట్ ముందు బైఠాయించారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఆశాలు వచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మచారీ మాట్లాడుతూ... 33 సంవత్సరాల అనుభవం కలిగిన ఆశా వర్కర్లకు ఇప్పుడు పరీక్ష పెట్టాల్సిన అవసరం ఏమిటని



ప్రశ్నించారు. గత ప్రభుత్వమే పరీక్ష పెట్టాలనే ఆలోచన చేస్తే సీఐటీయూ పోరాట ఫలితంగా తన ఆలోచనను విరమించుకుందని గుర్తు చేశారు. గత ప్రభుత్వ ఆలోచనలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని భావించడం సరైంది కాదని అన్నారు. కార్మిక సమస్యల విషయంలో కేసీఆర్ వదిలిన చెప్పుల్లోనే రేవంత్‌రెడ్డి కాళ్లు పెట్టి నడుస్తున్నాడని, ఈ విధానాలు మార్చుకోకపోతే ప్రభుత్వ పోరాటాల తీవ్రతను ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. ఆశాలకు రూ.18 వేలు వేతనం ఇస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొందని, ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జి.పద్మ, ధనలక్ష్మి, సత్య, దొడ్డ రవికుమార్, భూక్యా రమేష్, సుశీల, హేమ, విజయలక్ష్మి, మాధవి, రుక్మిణి, జయ, చిన్నక్క, శిరోమణిలు పాల్గొన్నారు.

## దేవాలయ పునర్నిర్మాణానికి విరాళం



*పాల్వంచ రూరల్, జూన్ 13 - ప్రభాతవార్త:*

మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో త్వరలోచేపట్టబోయే పునర్నిర్మాణానికి పాల్వంచకు చెందిన అమ్మవారి భక్తులు ఆడెపు గీత సాత్విక్ రూ.10 వేలు నగదును విరాళంగాఅందజేశారు. అర్చకులు వారికి అమ్మవారి శేష వస్త్ర ప్రసాదం అందజేశారు.

## జ్వరంతో వచ్చిన వారి వివరాలు రిజిస్టర్‌లో పొందుపర్చాలి

**- ఆర్ఎంపీలకు సూచించిన డాక్టర్ తనూజ**



*చంద్రుగొండ, జూన్ 13 - ప్రభాతవార్త:*

రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, జ్వరంతో వచ్చిన వారి వివరాలను ఆర్ఎంపీలు రిజిస్టర్‌లో పొందుపర్చాలని, ఫాలోఅప్ రిజిస్టర్ నిర్వహించాలని చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి తనూజ అన్నారు. కలెక్టర్, డీఎంహెచ్‌వోల ఆదేశాల మేరకు గురువారం స్థానిక ఆర్ఎంపీలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. వృద్ధులు, చిన్న పిల్లలకు అధిక యాంటీబయాటిక్స్ ఉపయోగించకూడదని, జ్వరం వచ్చిన మూడు రోజుల తర్వాత మాత్రమే రక్త పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఎలీసా నిర్ధారణ లేకుండా ర్యాపిడ్ టెస్టు ఆధారంగా డెంగ్యూ, మలేరియా నిర్ధారించకూడదని అన్నారు. ద్రవం ఓవర్‌లోడ్‌ను తగ్గిస్తుందని, జ్వరం వచ్చిన కేసుల వివరాలను తెలియజేయాలని సూచించారు.

## న్యాయవాదులు నిత్య విద్యార్థులు

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్**



*కొత్తగూడెం లీగల్, జూన్ 13 - ప్రభాతవార్త:*

న్యాయవాదులు ప్రతీరోజు విద్యార్థి అని, జీవితకాలం చట్టాలను చదివి అర్థం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అన్నారు. తెలంగాణ జూనియర్ న్యాయవాదుల ఫోరం అభ్యర్థన మేరకు కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ నూతన చట్టాలపై అవగాహన శిబిరం న్యాయవాదుల కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. జూలై 1వ తేదీ నుంచి అమలు కానున్న భారతీయ నాగరిక సంహిత 2023లోని కొన్ని ముఖ్యమైన సెక్షన్లపైన దాదాపు వంద మంది న్యాయవాదులకు లక్కినేని సత్యనారాయణ అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి, గ్రంథాలయ కార్యదర్శి సాధిక్‌పాషా, సీనియర్ న్యాయవాదులు గాజుల రాంమూర్తి, వీవీ సుధాకర్‌రావు, రామచంద్రారెడ్డి, అత్తులూరి మనోరమ, అడపాల మహాలక్ష్మి, పాతూరి విటల్, మారపాక రమేష్, దొడ్డ సంపత్, సంకుబాపన అనుదీప్, రవితేజ, యాస యుగంధర్, పాల రాజశేఖర్‌లు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## వైద్యశాఖలో ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాలు

*కొత్తగూడెం సింగరేణి, జూన్13 - ప్రభాతవార్త:*

జాతీయ ఆరోగ్యమిషన్ (ఎన్‌హెచ్ఎం)లో ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి తుదిజాబితాను సిద్ధం చేసినట్లు జిల్లా వైద్యాధికారి జేవీఎల్.శిరీష తెలిపారు. వైద్యాధికారి (ఆయుర్వేదం) -1, ఫార్మసిస్టులు (ఆయుర్వేదం, హోమియోపతి, యునాని, నేచురోపతి) -12 నియామకాలకు సంబంధించిన తుదిజాబితాను ఈనెల 14నుంచి జిల్లా అధికారిక వెబ్‌సైట్ పోర్టల్, ఆఫీస్ నోటీసుబోర్డులో అందుబాటులో ఉంచుతున్నట్లు ప్రకటించారు.

## 15న జాబ్‌మేళా

*కొత్తగూడెం సింగరేణి, జూన్13 - ప్రభాతవార్త:*

జిల్లా ఉపాధి కల్పనాశాఖ ఆధ్వర్యంలో ఈనెల 15న కలెక్టరేట్‌లో జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ జిల్లా అధికారి విజేత తెలిపారు. అపోలో ఫార్మసీ, సాయి అంజనా మోటార్స్‌లో హైదరాబాద్, భద్రాచలం, మణుగూరు, కొత్తగూడెం ప్రాంతాల్లోని ఉద్యోగ ఖాళీలకు ఇంటర్వ్యూలను నిర్వహించి ఎంపిక చేస్తారన్నారు. విద్యార్హతలు, ఉద్యోగ స్థాయిని అనుసరించి రూ.8వేల నుంచి 25వేల వరకు వేతనాలను చెల్లిస్తారని ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎస్ఎస్‌వోను కలిసిన ఐఎన్‌టీయూసీ నాయకులు



*రుద్రంపూర్, జూన్ 13 - ప్రభాతవార్త:*

ఎస్అండ్‌పీసీ ఏరియాకు నూతనంగా వచ్చిన ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్‌తో పిట్ కార్యదర్శి మోహన్‌రావు ఆధ్వర్యంలో కలిసి బొకే అందించారు. డిపార్ట్‌మెంట్ సమస్యలపై చర్చించారు. వాటిమీద ఎస్ఎస్‌వో సానుకూలంగా స్పందించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో లక్ష్మణరావు, హనోక్ రాజు, గౌస్, త్రిపాటి, సుద్దాల నరసింగం, సీతారాం, సురేష్, సంపత్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## పెద్దమ్మగుడి హుండీ ఆదాయం లెక్కింపు





*పాల్వంచ రూరల్, జూన్ 13 - ప్రభాతవార్త:*

మండలంలోని కేశవాపురం - జగన్నాధపురం గ్రామంలో వెలిసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి ఆలయంలో హుండీ ఆదాయం లెక్కించినట్లు ఆలయ ఈవో సుదర్శన్ తెలిపారు. 14.03.2024 నుంచి 12.06.2024 వరకు 91 రోజులకు గాను మొత్తం రూ.28,01,520 వచ్చినట్లు తెలిపారు. యూఎస్ఏ కరెన్సీ 5 డాలర్ల నోట్లు 2 మొత్తం 10 డాలర్లు వచ్చినవి అన్నారు. హుండీలలోని మిశ్రమ బంగారం, వెండిని సీలు వేసి తిరిగి హుండీలోనే వేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిశీలకులు బేలేసింగ్, కరూర్ వైశ్యా బ్యాంకు మేనేజర్, సిబ్బంది, 60 మంది సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్ద కొడుకులా మీ కష్టాలను తీరుస్తా

## కబ్జా చేసిన ప్రభుత్వ స్థలాలను బయటకు తీస్తాం -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం రూరల్, జూన్ 13, ప్రభాతవార్త: పేదల కళ్లల్లో ఆనందాన్ని చూసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందని తెలంగాణ రెవన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలు చెప్పిన సమస్యలను తీర్చేందుకు ప్రజల మధ్యకు వచ్చానన్నారు. గడిచిన ఆసెంబ్లీ ఎన్నికల్లో పేదల కష్టాలు తీర్చే ప్రభుత్వం రావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామన్నారు. పాలేరు నియోజకవర్గంలో రాబోయే కొద్దిరోజుల్లోనే ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇస్తామని ఇండ్ల మంత్రిని నేనే కాబట్టి రాబోయే మూడు సంవత్సరాల్లో అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి ఇస్తామన్నారు. కబ్జాచేసిన ప్రభుత్వ స్థలాలు బయటకు తీసి అర్హులైన పేదలకు పంచుతామన్నారు. గడిచిన పది సంవత్సరాల్లో రేషన్‌కార్డులు, ఆసరా పెన్షన్‌లు గత ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులు, పెన్షన్‌లు ఇస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో పైరవీలకు తావులేకుండా అర్హులైన పేదవారికి ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి మద్దిశ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు బేబి స్వర్ణకుమారి, కాంగ్రెస్ జిల్లా నాయకులు మద్ది మల్లారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకట్‌రెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసును ఛేదించిన దర్యాప్తు అధికారి కీలకం

### ఆరేళ్ల చిన్నారిపై ఆటోడ్రైవర్ అఘాయిత్యం
### నిందితుడికి 20ఏళ్లు జైలుశిక్ష 55వేల జరిమానా విధింపు
### జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ ప్రశంసలు

క్రైం, జూన్ 13, ప్రభాతవార్త: ముక్కుపచ్చలారని ఆరేళ్ల చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడిన ఘటనలో దర్యాప్తు అధికారి కీలకంగా వ్యవహరించారు. కేసును చేదించడంలో అత్యంత ప్రతిభ కనబర్చిన దర్యాప్తు పాత్ర పకడ్బందీగా చేపట్టారు. దీనికి సంబంధించిన పూర్వపర వివరాలను జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ వివరిస్తూ సదరు పోలీస్ అధికారులు ప్రసంశించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన ఆటోడ్రైవర్ కాంపౌండ్ కార్తిక్(20) ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు అదే గ్రామంలో ఆరేళ్లచిన్నారిపై కన్నేశాడు. 23 మార్చి 5వ తేదిన సాయంత్రం ఆటోలో ఇంటి నుండి అభం శుభం తెలియని చిన్నారిపై అత్యాచారం చేశాడు. ఈ సంఘటనపై రఘునాథపాలెం పోలీస్ స్టేషన్‌లో 2023 మార్చి ఆరో తేదిలో తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పట్లో కేసు నమోదు చేశారు. పోక్సో చట్టం కింద క్రైమ్ నెంబర్ 54/2023/యు/ఏస్ 366ఏ 374ఐపిసి సెక్షన్ ప్రకారం 5ఆర్/డబ్ల్యూ 6 పురస్కరించుకొని కేసు నమోదు అయింది. రఘునాథపాలెం పోలీసులు నిర్వహించిన దర్యాప్తులో నిందితుడి పాత్ర కీలకంగా ఉండటంతో సాక్షాలు సేకరించి న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారు. అప్పట్లో కమ్మం ఏసి గట్టు బసవారెడ్డి దర్యాప్తు అధికారిగా వ్యవహరించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ శంకర్ భరోసా లీగల్ అధికారి ఎం.ఉమారాణి కోర్ట్ కానిస్టేబుల్ జి.రవికిషోర్ కోర్టు లైజనింగ్ అధికారులు హెడ్ కానిస్టేబుల్ వి.మోహన్‌రావు, కె.శ్రీనివాసరావు హోంగార్డ్ ఆయుబులను పోలీస్ కమీషనర్ అభినందించారు. నేరం రుజువు కావడంతో ఖమ్మం ఒకటవ అదనపు జిల్లా సెషన్ కోర్టు జడ్జి ఉమాదేవి గురువారం తీర్పును వెలువరించారు. ఈ కేసులో నిందితుడికి 20 సంవత్సరాల జైలుశిక్ష, 55వేల రూపాయల జరిమానా విధించారు.

# మన్యం ప్రాంతంపై కేవీపీకి మమకారం

### -17న చర్ల మండల పర్యటన
### -రూ.కోటి నిధులతో పలు అభివృద్ధి పనులు
### -హైకోర్టు అడ్వకేట్ సతీష్‌కుమార్



చర్ల, ప్రభాతవార్త : ఈ నెల 17న మాజీ రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచంద్రరావు పర్యటించనున్నారని హై కోర్టు అడ్వకేట్ సీ.హెచ్.సతీష్‌కుమార్ తెలిపారు. గురువారం స్థానిక శైలజావిహారల్‌లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవీపీ ఏజెన్సీ ప్రాంతం అంటే ఎంతో ఇష్టమని గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఆకాంక్షతో కేవీపీ గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఆకాంక్షతో కేవీపీతో ఉన్న చొరవతో ఆయన రాజ్యసభ సభ్యులుగా ఉన్న సమయంలో సుమారు రూ.కోటి నిధులు వెచ్చించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఎన్నో సందర్భాలలో ఏజెన్సీ పర్యటన చేయాలని ఆకాంక్ష ఉన్న సమయంలో కుదరక రాలేక పోయారని అన్నారు. ఎన్నో ఏళ్ళుగా పెండింగ్‌లో ఉన్న వద్దిపేట చెక్ డ్యామ్ డిగ్రీ కళాశాల వంటి స్థానిక సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేయాలని కోరుతామన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయం ఈ ప్రాంత సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని, మన దురదృష్టవశాత్తు వై.ఎస్.రాజేఖర్‌రెడ్డి అకాల రమణంతో నేటి సమస్యల పరిష్కారం కాలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, ఈ ప్రాంత సమస్యలు కే.వీ.పీ దృష్టికి తీసుకెళ్తే పరిష్కారం అయ్యే ఆస్కారం ఉందన్నారు. కేవీపీ పర్యటన విజయవంతానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో చీమలమర్రి మురళీభద్రం, తడికల లాలయ్య, వలసయ్య, పండు, కిషోర్, పటేల్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాలను అభినందించిన మంత్రి తుమ్మల



పాల్వంచ, జూన్ 13 - ప్రభాతవార్త: రాష్ట్ర వ్యవసాయ శాఖా, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావును అభినందించారు. గురువాంర గండుగులపల్లిలోని మంత్రి నివాసంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాలతో పాటు పాల్వంచ కాంగ్రెస్ నాయకులు మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఉమ్మడి ఖమనమం జిల్లా, కొత్తగూడెం జిల్లాల సహకార మార్కెటింగ్ చైర్మన్‌గా కొత్వాల ఎన్నిక కావడం పట్ల మంత్రి అభినందించారు. డీసీఎంఎస్ అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి అన్నారు. పాల్వంచ మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండం వెంకన్న, నాయకులు వై. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## దశదిన కర్మలకు బియ్యం వితరణ

పినపాక, జూన్ 13, ప్రభాతవార్త మండల పరిధిలోని ఎల్చిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొప్పుల సాంబశివరావు గత కొద్దిరోజుల క్రితం అనారోగ్య కారణంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం మృతుని కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. దశదిన కర్మల నిమిత్తం 25 కేజీల బియ్యం వితరణగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఆ కుటుంబాన్ని పరామర్శించి సాయం అందజేసినట్టు తెలిపారు.

## నులిపురుగుల నివారణకు చర్యలు



పినపాక, జూన్ 13, ప్రభాతవార్త మండల పరిధిలో ఉన్న మొదటి సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వయస్సులోపు పిల్లలకు నులిపురుగుల నివారణా మాత్రలు ఈనెల 20న పంపిణీ చేయనున్నట్టు ఎంపిడిఓ రామకృష్ణ, పిహెచ్‌సి వైద్యురాలు శృతి తెలిపారు. రైతు వేదికలో ఎంపిపి గుమ్మడి గాంధీ, ఎంపిడిఓ రామకృష్ణ అధ్యక్షతన ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని గురువారం ఏర్పాటు చేశారు. నులిపురుగుల వలన పిల్లలకు ప్రమాదకరమని, వీటితో రక్తహీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, పిల్లల్లో వీటిని నివారించినట్లయితే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. దీనిపై నిర్లక్ష్యంగా వ్యవహరించే చర్యలలో భాగంగా విధులు కేటాయించిన సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈనెల 20న జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో, కళాశాలల్లో అల్బెండజోల్ మాత్రం పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. మండలంలోని పిల్లలు, తల్లిదండ్రులు ఈ మాత్రల పంపిణీ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. 20న అనారోగ్య, ఇతర కారణాల వల్ల మాత్రలు వేసుకోని విద్యార్థులకు మళ్లీ తప్పని సరిగా ఈనెల 27న మాత్రలు అందించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వెంకటేశ్వరరావు, సిడిపిఓ జయలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి



వైరా, జూన్13,(ప్రభాతవార్త):
నిరంతరం గిరిజన హక్కుల కోసం పోరాడుతున్న తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఈ నెల20,21న వైరాలో జరుగుతున్నాయని శిక్షణ తరగతులకు ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి దాదాపు 150 మంది కార్యకర్తలు ప్రతినిధులుగా హాజరవుతున్నట్లు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. గురువారం వైరా పట్టణం బోడేపూడి భవన్‌లో గిరిజన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయడానికి కార్యకర్తలకు రాజకీయ తర్ఫీదు ఇచ్చి గిరిజనులకు సేవా కార్యక్రమాలతో పాటు హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం చేయడానికి ఈ శిక్షణా తరగతులు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. అనేక జిల్లాలో వివిధ ప్రాంతాల్లో గిరిజనుల సమస్యలు ఇప్పటికే గిరిజన సంఘం సర్వేలు చేసే సంవత్సరం గుర్తించిందని వాటి పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. శిక్షణా తరగతులు విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా మండల నాయకులు భూక్యా కృష్ణనాయక్, బానోతు హరిచంద్, కృష్ణకాంత్, రాములు, రమేష్, సుధాకర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా వైద్యునిగా పేద ప్రజలకు వైద్యసేవలు అందించాలి



వైరా, జూన్13,(ప్రభాతవార్త):
జాతీయ మెడికల్ ప్రవేశ పరీక్ష(నీట్)లో జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 720 మార్కులకు 595 మార్కులు సాధించి వైద్యవిద్యను అభ్యసించబోతున్న జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, మాజీ ఎంపిపి బొంతు సమత దంపతుల తనయుడు బొంతు భగత్‌ను సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు శాలువా కప్పి పూలబొకే ఇచ్చి అభినందించారు. గురువారం సిపిఎం వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నీట్ ర్యాంకర్ బొంతు భగత్‌కు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఓపెన్ కేటగిరిలో బొంతు భగత్ ఎంబిబిఎస్ సీటు సాధించడం అభినందనీయం అన్నారు. తల్లిదండ్రుల స్ఫూర్తితో వైద్య విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు ఆశయాల సాధనకు ప్రజావైద్యునిగా పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, వైరా పట్టణం, రూరల్, కొణిజర్ల మండలాల కార్యదర్శులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, చెరుకుమల్లి కుటుంబరావు, పట్టణ నాయకులు చింతనిప్పు చలపతిరావు, బోడపట్ల రవీందర్, మల్లెంపాటి రామారావు, హరి వెంకటేశ్వరరావు, కొంగర సుధాకర్ గుడిమెట్ల రజిత, అనుమోలు రామారావు, రాచబంటి బత్తిరన్న, గుడిమెట్ల మోహన్‌రావు, గుమ్మా నర్సింహారావు, సంక్రాంతి నరసయ్య, బెజవాడ వీరభద్రం, సంక్రాంతి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## సంక్షోభం నుండి చేనేతను కాపాడాలి

**చండూరు:** ప్రభుత్వం చేనేత రంగానికి బడ్జెట్ కేటాయించకపోవడం బాధాకరం.మేధావులతో చర్చించి చేనేత రంగాన్ని సంక్షోభం నుండి గట్టెక్కించాలి.ప్రతి చేనేత కార్మికుడికి 3వేల రూపాయల యారన్ సబ్సిడి చెల్లించాలి,రాష్ట్రంలోని చేనేత కార్మికులందరికీ స్టాండ్ మగ్గాలు అందజేయాలన్నారు.

## సరస్వతి తల్లి విగ్రహ ఆవిష్కరణ



కారేపల్లి, జూన్ 13,, (ప్రభాతవార్త):
కారేపల్లి మండల పరిధిలోని గాంధీనగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సరస్వతి తల్లి విగ్రహాన్ని మండల ఎంఈవో ఎం జయరాజు ఆవిష్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, వెంకటేశ్వర్ల దంపతుల కుమారుడు రాహుల్ కుమార్తె సుష్మ సహకారంతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో జయరాజు మాట్లాడుతూ..... ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి మాత విగ్రహాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ఆవరణలో రాగానే సరస్వతి మాతాకు పూజలు చేసి పాఠశాలల్లోనే తరగతి గదులకు వెళ్ళి ప్రశాంతంగా చదువుకునేలా ఉన్నాయన్నారు. ఈ ఏడాది జరిగిన 10వ తరగతి పరీక్షల్లో 9,8 జీపీతో మండల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థి జి వినయ్‌కుమార్‌ని ఎంఈవో, పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి నామ, మాణిక్యారం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్, వేణ/, మాదవరావు, పాఠశాల సిబ్బంది పద్మ, జ్యోతి, ప్రేమ్‌సాగర్, రమేష్, వీరభద్రం, విజయ, శ్రీవాణి, వివో జయసుద, తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయానికి మైక్ సెట్ సామాగ్రి బహూకరణ

కారేపల్లి, జూన్ 13, (ప్రభాతవార్త):



మండల కేంద్రమైన కారేపల్లిలో గల సాయిబాబా ఆలయానికి గురువారం స్థానిక వ్యాపారి చిరునోముల మాదవ్ మైక్‌సెట్ సామాగ్రిని వితరణగా అందజేశారు. సాయిబాబా ఆలయంలో ప్రస్తుతం ఉన్న మైక్‌సెట్‌కు అదనంగా ఏర్పాటు చేసేందుకు రూ. 5వేలు విలువైన మైక్‌సెట్ సామాగ్రిని ఆలయ అర్చకులు సాగసాయిశర్మకు మాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా మాదవ్‌ను ఆలయ కమిటీ భక్తమండలి అభినందించారు. ఆలయ అభివృద్ధికి భక్తులు, దాతలు సహకరించాలని సాయిబాబా భక్తమండలి విజ్ఞప్తి చేశారు.

### పెద్దమ్మతల్లి ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు



కారేపల్లి, జూన్ 13, (ప్రభాతవార్త):
మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయంలో 8వ వార్షికోత్సవ వేడుకలు 3రోజుల పాటు ఘనంగా జరగనున్నవని గురువారం పెద్దమ్మతల్లి దేవాలయ కమిటీ తెలిపింది. 7వసంతాలు పూర్తి చేసుకొని 8వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా 3రోజుల పాటు (శుక్ర,శని,ఆదివారం) అత్యంత వైభవంగా వార్షికోత్సవాలు జరగనున్నవని తెలిపారు. శుక్రవారం ఉదయం దేవాలయంలో మామిడి తోరణాల అలంకరణతో ప్రారంభమై విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, రక్షబంధనం, దీక్షాధారణ, అభిషేకం, కుంకుమపూజ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, హోమం, తీర్థప్రసాదం వినియోగం అనంతరం 15వ తేదీన మధ్యాహ్నం 12గంటలకు అన్నదానం, 16వ తేదీన సాయంత్రం 4గంటలకు శ్రీ పెద్దమ్మతల్లి గ్రామ సేవ ఊరేగింపు నిర్వహించబడునని తెలిపారు. ఈ వార్షికోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసి అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.




### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## గంగమ్మ తల్లికి బోనాలు ఎత్తిన మహిళలు



కారేపల్లి, జూన్ 13, (ప్రభాతవార్త):
గంగమ్మతల్ల విగ్రహ ప్రతిష్ట ముగిసిన తర్వాత ఉసిరికాయలపల్లి గ్రామంలో గురువారం భారీ సంఖ్యలో మహిళలు ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ప్రతిష్టించిన గంగమ్మతల్లికి యాదవ సంఘం సభ్యులు ఘనంగా బోనాలు సమర్పించారు. పూజారి కొత్తలంక కైలాసశర్మ ఆధ్వర్యంలో గురువారం గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. బోనం అంటే భోజనం అని అర్థం. ఇది



అమ్మవారికి నైవేత్య రూపంలో సమర్పించే భోజనం. మట్టికుండల్లో, రాగికుండల్లో అన్నంతో పాటు కొన్ని సందర్భాల్లో పాలు, బెల్లాన్ని కూడా అమ్మవారికి బోనాల రూపంలో సమర్పిస్తారు. మహిళలు వేపరెమ్మలతో, పసుపు, కుంకుమలతో బోనాలు సమర్పించి తమ మొక్కలను తీర్చుకున్నారు. బాజా భజంత్రీలతో గజ్జెల్లాగు తొడిగి పోతురాజు వేషధారణతో జాల సాంబ యాదవ్ బోనాల సమర్పణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు శతమా. ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు మాట్లాడుతూ.... సకాలంలో వరుణ/డు కరుణించి పాడి పంటలు సమృద్దిగా పండి, పిల్లా జల్లా సంతోషాలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆ గంగమ్మతల్లిని వేడుకున్నామన్నారు. తొలకరి వర్షాలతో ప్రారంభమయ్యే ఈ మాసంలో విగ్రహ దేవతలను ఆరాధించడం యాదవుల సాంప్రదాయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు జాల సాంబయాదవ్ (పోతురాజు) గడ్డం వెంకటేశ్వర్లు, మండల వెంకన్న, కొమ్ము వెంకన్న, గడ్డం పెద్ద బక్కయ్య, పచ్చిపాల సైదులు, పచ్చిపాల తిరుపతిరావు, రెడ్డిబోయిన రవి, రాచబండి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కురుమతి అబ్బయ్యకు ఘన నివాళి

చండూరు/గట్టుప్పల్,13జూన్,(ప్రభాతవార్త):
సిపిఎం గట్టుప్పల్ టౌన్ శాఖ సభ్యులు కురుమతి అబ్బయ్య మరణం సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం జిల్లా సెక్రెటేరియట్ సభ్యులు బండల శ్రీశైలం అన్నారు.అబ్బయ్య దశదిన కార్యక్రమానికి ఆయన హాజరై అబ్బయ్య చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ అబ్బయ్య చిన్ననాటినుండి కూలి పోరాటంలో,రైతు పోరాటంలో అనేక ప్రజా ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించాడన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు చాపల మారయ్య, మండల కమిటి సభ్యులు కర్నాటి సుధాకర్,ఖమ్మం రాములు, వల్లూరి శ్రీశైలం,మండల నాయకులు కర్నాటి తుకారాం,పెదగాని నరసింహ, టేకుమట్ల కృష్ణ,శ్రీరాముల వెంకటేశం, పర్సబోని యాదగిరి, చిక్కుల సైదులు,ఆకారపు వెంకటేశం, రేవల్లి సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌సి బకాయిలు విడుదల పట్ల గోపాలమిత్రల హర్షం

*కల్లూరు, జూన్ 13, ప్రభాతవార్త*

పశు సంవర్ధక శాఖ అనుబంధంగా పశుగణాభివృద్ధి సంస్థలలో 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న గోపాలమిత్రలుక పిఆర్‌సి బకాయిలు విడుదల చేయడం పట్ల గోపాల మిత్ర సంఘం జిల్లా అధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు, సత్తుపల్లి నియోజకవర్గ గోపాలమిత్ర సంఘం అధ్యక్షులు ఖమ్మంపాటి అప్పారావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గోపాలమిత్ర సంఘానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఇచ్చిన విధంగా పెండింగ్‌లో ఉన్న 21 నెలల పిఆర్‌సి బకాయిలను విడుదల చేసిందన్నారు. మిగిలిన సమస్యలు సైతం త్వరలోనే పరిష్కారమవుతాయని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే మా గోపాలమిత్రల పెండింగ్ బకాయిలకు కృషిచేసినటువంటి ఖమ్మం జిల్లా మంత్రి మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, గోపాలమిత్ర అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చెరుకు శ్రీనివాసరావులకు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మాదిగల ఆత్మగౌరవ కవాతు విజయవంతం చేయాలి

*చండూరు,13జూన్,ప్రభాతవార్త:*

ఉధ్యమాల చరిత్ర కలిగిన ఎమ్మార్పిఎస్ 30 సంవత్సరాలు అయిన సందర్భంగా మాదిగ యువతి యువకులను చైతన్యం చేసే మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయాలని ఎమ్మార్పిఎస్ నాయకులు పిలుపునిచ్చారు. చండూరు మండల కేంద్రంలో ఎంఎస్పిఇ జిల్లా సహాయ కార్యదర్శి నలగంటి రమేష్ మాదిగ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగలు పాల్గొని మాట్లాడుతూ మాదిగ మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాలుగా ఉధ్యమం కొనసాగుతుందని, ఈ నేపధ్యంలో ఎన్నో అవమానాలు, అక్రమ కేసులు, నిర్భంధాలను అదిగమించి జాతి భవిష్యత్తు లక్ష్యంగా చేసిన ఉధ్యమం దండోరా ఉధ్యమమన్నారు. జులై 7న వరంగల్‌లో జరగబోయే మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు ఇరిగి దుర్గాప్రసాద్ మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు కురుపాటి శంకర్‌మాదిగ, ఎమ్మార్పిఎస్ మండల గౌరవాధ్యక్షులు ఆకారం యేసు మాదిగ, ఎమ్మార్పిఎస్ నాంపల్లి మండలఉపాధ్యక్షులు జోగు యాదయ్యమాదిగ, ఎమ్మార్పిఎస్ మర్రిగూడ మండల నాయకులు మైలారం రాజుమాదిగ, ఎంఎస్పీ చండూరు మండల ఉపాధ్యక్షులు పోలె సురేష్‌మాదిగ, ఎమ్మార్పిఎస్ మండల నాయకులు నారపాక శేఖర్, దామర స్వామి, తరి సురేష్‌మాదిగ, పొట్టెపాక శీనుమాదిగ, , విష్ణు, పాల్గొన్నారు.

## మల్లన్నకు శుభాకాంక్షల వెల్లువ



*భువనగిరి ప్రభాతవార్త:*

తీన్మార్ మల్లన్న(చింతపండు నవీన్ కుమార్) ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర శాసనమండిలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తీన్మార్ మల్లన్నను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి హాజరై తీన్మార్ మల్లన్నకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్చార్జ్ దీపా దాస్ మున్షీ, మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ బలూల్మరి వెంకట్‌తో కలిసి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు అభినందించారు.



## నిరుపేద వృద్ధ మహిళలకు నిత్యావసరాలు పంపిణి



*తల్లాడ, జూన్ 13, ప్రభాతవార్త*

తల్లాడ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి ఆధ్వర్యంలో గురువారం రెడ్డెం రామకృష్ణారెడ్డి కుమారుడు రెడ్డెం ఉమామహేశ్వరరెడ్డి జన్మదినం సందర్భంగా నిరుపేద, వృద్ద మహిళలు 15 మందికి నిత్యావసర సరుకులు వితరణ చేయడంతో అనారోగ్యంతో బాధపడుతున్న తడికమళ్ళ నరసింహారావు కుమార్తె వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 5 వేలు ఆర్ధిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరి నంబూరు కనకదుర్గ ప్రసాద్, ఎలెక్ట్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు, ఎలెక్ట్ సెక్రటరీ శీలం వెంకటరెడ్డి, ఎలెక్ట్ ట్రెజరర్ కటికి వెంకటేశ్వరరావు, వేమిరెడ్డి నాగిరెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, వేమిరెడ్డి చిన్న కృష్ణారెడ్డి, దగ్గుల నారాయణరెడ్డి, దగ్గుల ప్రభాకర్‌రెడ్డి, వేమిరెడ్డి సీతారాంరెడ్డి, ఎస్‌బి ప్రసాద్ లయన్స్ సభ్యులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



*సత్తుపల్లి,జూన్ 13, ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, విద్యార్థులను అధికంగా పాఠశాలల్లో చేర్పించాలని ఉపాధ్యాయులన, తల్లిదండ్రులను ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ కోరారు. పట్టణంలోని పాత సెంటర్‌లోని జిల్లాపరిషత్ మరియు మండల పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాటను ఎమ్మెల్యే డా రాఘమయి గురువారం ప్రారంభించారు. పిల్లలకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలను అందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలోని పాఠశాలలను తెరిచిన మొదటి రోజునే మునుపెన్నడూ లేని విధంగా విద్యార్థినీ, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్స్‌ను అందించిన ఘనత ఈ ప్రభుత్వానికు దక్కుతుందని ఆమె అన్నారు. గతంలో పాఠశాలలు ప్రారంభించిన తరువాత మధ్యలోనో మరియు చివరిలోనే పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్స్‌ను అందించే వారని నేగు రేవంత్ ప్రభుత్వం ఇవన్నీ పాఠశాలలు ప్రారంభించిన రోజునే అందించడం రాష్ట్ర చరిత్రలోనే చెప్పుకోదగ్గ విషయమని ఆమె అన్నారు. పూర్వం పాఠశాలల్లో చదువుకునే రోజుల్లో కింద కూర్చోవడానికి బల్లలు లేక పోతే గోని సంచులు తీసుకొచ్చి చదువులందించే పరిస్థితి ఉండేదని నేడు విద్యార్థులకు అన్ని వసతులను ప్రభుత్వం కల్పిస్తుందని మంచిగా చదువుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకొని పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆమె ఆకాక్షించారు. ఇదే పాఠశాలలో తన భర్త డా. మట్టా దయానంద్ చదువుకున్నారని, ఈ పాఠశాలలో చదువుకున్న వారు చాలా మంది ఉన్నతస్థాయిలలో ఉన్నారని ఎమ్మెల్యే డా. రాఘమయి గుర్తు చేశారు. పాఠశాల అభివృద్ధికి తన



వంతుగా రూ. 25 వేలు ఆర్ధిక సహాయం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే డా. రాఘమయి దయాంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, ఎండివో నాగేశ్వరరావు, ఎంఈవో రాములు, హెడ్ మాస్టర్ శైలు కుమారి, నాయకులు చల్లగుండ్ల నర్సింహారావు, గాదె చెన్నారావు, కౌన్సిలర్‌లు మొరిశెట్టి సాంబవరావు, కమల్‌పాషా, పింగలి శామ్యూల్, కౌన్సిలర్ మందపాటి పద్మవతి జ్యోతి, పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## బడి బాటను ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి



*పెనుబల్లి, జూన్ 13, ప్రభాతవార్త*

మండల పరిధిలోని లంకపల్లి మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో, వియం. బంజర్ జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని గురువారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర చరిత్రలోనే స్కూల్స్ తెరిచిన మొదటి రోజే పుస్తకాలు, యూనిఫామ్స్ మొత్తం ఒకేసారి అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు బాగా చదువుకొని మంచి భవిష్యత్తులో ఉండాలని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, తహశీల్దార్, ఎంపిడిఓ, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, పెనుబల్లి గ్రామ, మండల కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బుక్కా కృష్ణవేణి కుటుంబాన్ని పరామర్శించిన సండ్ర



*పెనుబల్లి, జూన్ 13, ప్రభాతవార్త*

మండల పరిధిలోని వియం. బంజర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు బుక్కా కృష్ణవేణి కుమార్తె ఇటీవల కాలంలో మృతిచెందగా మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి, మృతిచెందిన కుమార్తె ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, భూక్య ప్రసాద్, కొత్తగుండ్ల అప్పారావు, తావు నాయక్, గోదా శ్రీనివాసరావు, వంగా గిరిజాపతి, ఎస్‌కె. గౌస్, బాబురావు తదితరులు సంతాపం తెలిపారు.

## దశ దిన కర్మలో పాల్గొన్న పాండురంగారెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 13:*

అనుముల మండలం కొరివేనిగూడెం గ్రామానికి చెందిన మేరెడ్డి వెంకటరెడ్డి మాతృమూర్తి విజయలక్ష్మి దశ దిన కర్మ కార్యక్రమంలో బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి గురువారం పాల్గొన్నారు. ఈసందర్భంగా అమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అయన వెంట తిరుమలగిరి సాగర్ మండలం వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, నడ్డి లింగయ్యయాదవ్, సక్రునాయక్, శ్రీకాంత్‌రెడ్డి, గజ్జలనాగార్జునరెడ్డి, గజ్జల శివానందరెడ్డి, పోలోజు రమేష్‌చారి, కూన్‌రెడ్డి సంతోష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# కామేపల్లిలో ఈదురు గాలులతో భారీ వర్షం

**ఉరుములు, మెరుపులతో**

**విద్యుత్ సరఫరాకు అంతరాయం**

**చల్లబడిన వాతావరణం**

**ఎండల నుంచి ప్రజలకు ఉపశమనం**





*కామేపల్లి, జూన్ 13 (ప్రభాతవార్త):* కామేపల్లి మండలంలో బలమైన ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఎండ తమ ప్రతాపం చూపింది. సాయంత్రం ఆకాశం ఒక్కసారిగా మేఘావృతమై ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. దీంతో విద్యుత్ సరఫరా కు అంతరాయం కలిగింది. ఈ వర్షం ఇటీవల పత్తి విత్తనాలు చేనులలో విత్తి అవి మొలకెత్తిన రైతులకు ఎంతగానో ఆనందాన్ని ఇచ్చింది. తొలకరి పత్తి సాగుకు జీవం పోసింది. కాగా వాతావరణం చల్లబడింది. దీంతో ఎండల నుంచి ప్రజలకు ఉపశమనం లభించింది.

## ఎంపీ బలరాం నాయక్‌ను కలిసిన రాయల లక్ష్మయ్య



*కామేపల్లి, జూన్ 13 (ప్రభాతవార్త):* మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్‌ను కాంగ్రెస్ నాయకులు, కామేపల్లి మాజీ ఉప సర్పంచ్ రాయల లక్ష్మయ్యగురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికలలో ఘనవిజయం సాధించిన బలరాం నాయక్‌కు లక్ష్మయ్య శాలువా కప్పి సత్కరించారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కామేపల్లి మండలంతో పాటు ఇల్లందు నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీనిచ్చిన ఓటర్లకు తన గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ శ్రేణులకు బలరాం నాయక్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అండగా ఉంటానని, పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి సీనియర్ కాంగ్రెస్ కాలంగి చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

## గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదవీ బాధ్యతలు



*గుండాల ప్రభాతవార్త:* ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ పదోన్నతుల్లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండాల గెజిటెడ్ హెడ్మాస్టర్‌గా గంధం చంద్రకళ బాధ్యతలు స్వీకిరంచారు. అదేవిధంగా జెడ్‌పిహెచ్‌ఎస్ పెద్ద వడిశాల ప్రధానోపాధ్యాయులుగా పి.మురళీమోహన్, జడ్పీహెచ్ఎస్ వస్తా కొండూరు ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, జడ్పీహెచ్ఎస్ సుద్దాల ప్రధానోపాధ్యాయులుగా మన్నె అగ్గి రాములు, జడ్‌పిహెచ్ఎస్ సీదారాంపురం ప్రధానోపాధ్యాయులుగా ఏ.పద్మజ, జెడ్‌పిహెచ్ఎస్ వెల్మజాల, ప్రధానోపాధ్యాయులుగా ఎండి.గౌసుద్దీన్, జడ్పీహెచ్ఎస్ అనంతారంక ప్రధానోపాధ్యాయులగా ఎం.పునర్వాసులో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల, గ్రామ ప్రజల సహకారంతో పాఠశాల విద్యాభివృద్ధికి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తానని చెప్పారు. ఈ కారక్రమంలో ఉపాధ్యాక్షులు జక్కర్తి రామకృష్ణ, హరిత, జగన్, రవి, భాగ్యలక్ష్మి, శ్రీనివాస్, సతీష్ పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష లీకేజీ ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

**కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి సుప్రీంకోర్టు మద్దతు తెలపడం హర్షనీయం**

**బాణసంచా పేల్చి సంబరాలుచ చేసుకున్నా ఖమ్మం డాక్టర్స్ మెడికల్ ఆకాడమీ విద్యార్థులు**

**గ్రేస్ మార్కులు పొందిన 1,563 మంది విద్యార్థుల స్కోర్ కార్డులను రద్దుతో హర్షకేతాలు**




*ఖమ్మం విద్యావిభాగం, ప్రభాతవార్త:* నీట్ పరీక్షా లీకేజి ఘటనపై కేంద్ర ప్రభుత్వ సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నీట్ అర్హత సాధించిన విద్యార్థులు డిమాండ్ చేశారు. మెరిట్ విద్యార్థులకు అన్యాయం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న డాక్టర్స్ ఆకాడమీ విద్యార్థులు డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. 1563 మంది గ్రేస్ మార్కుల విద్యార్థులకు తిరిగి పరీక్ష నిర్వహణను స్వాగతిస్తూ బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాన్ని స్వాగతిస్తూ సుప్రీంకోర్టు సమర్థించడంతోపాటు గ్రేస్ మార్కులు పొందిన 1563 మంది విద్యార్థులకు తిరిగి పరీక్ష నిర్వహిస్తూ వారి స్కోర్ కార్డు రద్దు చేయాలని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం డాక్టర్స్ మెడికల్ ఆకాడమీ చైర్మన్ తెలంగాణ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయల సతీష్‌బాబు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర కోట 15శాతం రద్దు చేసి లోకల్ ఏరియా షరతులను మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. మరోసారి నిర్వహించే నీట్ పరీక్ష నిర్వహణలో అవకతవకలు జరగకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వటం అభినందనీయం అన్నారు. గ్రేస్ మార్కులు సాధించిన విద్యార్థులకు నిర్వహించే పరీక్షలు నిష్పక్షపాతంగా నిర్వహించాలని తోటి విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే చర్యలు



*నేలకొండపల్లి, జూన్ 13 ప్రభాతవార్త:* ఎమ్మార్పీ రేటు కంటే అధిక ధరలకు విత్తనాలను విక్రయించే ఎరువుల దుకాణాల డీలర్‌ల పై విత్తన చట్ట ప్రకారం చర్యలు చేపడతామని కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర తీవ్రంగా హెచ్చరించారు. గురువారం నేలకొండపల్లి, మంగాపురంతండా గ్రామాలలోని ఎరువుల దుకాణాలను ఆయన సందర్శించి రికార్డులను, ఎరువుల గౌడౌన్‌లను తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఏడిఏ ఎస్.విజయచంద్ర మాట్లాడుతూ విత్తన వ్యాపారులు అందరూ చట్టానికి లోబడి వ్యాపారం చేయాలని ఆయన చెప్పారు. రైతులకు ఇచ్చే బిల్లు మీద వారి పూర్తి వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని చెప్పారు. లాట్ నెంబర్‌లను సరి చూడాలని, రైతు వారీగా విత్తన విక్రయాలను రిజిష్టర్‌లో పొందుపర్చాలని ఆయన చెప్పారు. అట్టి రిజిష్టర్‌లను ప్రతిరోజు తనిఖీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. ప్రతి రోజు విత్తనాలు అమ్మిన రిపోర్టును సమర్పించాలని, రిజిష్టర్‌లను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని, స్టాక్ బోర్డు, ధరల పట్టికను తప్పని సరిగా ప్రదర్శించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి, ఏఇవోలు పాల్గొన్నారు.

## ముజ్జుగూడెం గ్రామ పంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ వితరణ



*నేలకొండపల్లి, జూన్ 13 ప్రభాతవార్త:* ముజ్జుగూడెం గ్రామ పంచాయతీకి శవాలను భద్రపర్చే ఫ్రీజర్ బాక్స్‌ను మంద్రాజుపల్లి గ్రామంకు చెందిన దాతలు నెల్లూరి జనార్ధనరావు, కస్తూరి దంపతులు గురువారం వితరణగా అందచేసారు. కస్తూరి తమ తల్లిదండ్రులైన నున్నా రామయ్య, నరసమ్మ జ్ఞాపకార్థం ఫ్రీజర్ బాక్స్‌ను అందచేసారు. ఈ కార్యక్రమంలో ముజ్జుగూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు వేగినాటి లక్ష్మీనర్సయ్య, తన్నీరు నారాయణ, గంధం నాగరాజు, ఆర్.నాగేంద్ర, ఆర్.ఉపేందర్, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, బొడ్డు చిన్ని, ముజ్జుగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి రవికుమార్ పాల్గొన్నారు.

### చిన్నారుల్లో మానసిక,శారీరక ఎదుగుదలను గమనించాలి

*త్రిపురారం,13జూన్,ప్రభాతవార్త:* చిన్నారుల వయసును బట్టి నిర్దేశించిన మానసిక శారీరక స్థితిగతులను ఎప్పటికప్పుడు గమనించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి అన్నారు. గురువారం 0-5 సంవత్సరాల పిల్లల బరువులను తూకం వేశారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే ఆ వయసుల చిన్నారుల పోషణ, ఆరోగ్య,మానసిక శారీరక ఎదుగుదల స్థితిగతులను విధిగా నమోదు చేసుకుని వారి వయసులకు అనుగుణంగా నిర్థిష్టమైన తూకం లేకుంటే లోపాలను గురించి స్థానిక వైద్యాధికారి వద్ద పరీక్షలు చేయించాలన్నారు.

# సీతారామప్రాజెక్టు పంప్‌హౌజ్‌కు పవర్ సప్లై ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి



**అశ్వాపురం, జూన్13, ప్రభాతవార్త.**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలపరిధిలోని బీజీ కొత్తూరు వద్ద వున్న సీతారామప్రాజెక్టు పంప్‌హౌజ్‌కు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పవర్ సప్లైను ప్రారంభించారు. గురువారం ఆయన రాష్ట్ర సాగునీటి పారుదల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రెవెన్యూ గృహ నిర్మాణ పౌరసమాచార శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత జౌళి శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలసి అమ్మగారిపల్లి వద్దవున్న సీతారామప్రాజెక్టు హెడ్ రెగ్యులేటరీ పనులను, అక్కడ వ్యూ పాయింట్ వద్ద ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అక్కడినుండి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పంప్‌హౌజ్-1నిర్మాణపనులను పరిశీలించిన అనంతరం పవర్ సప్లైను ప్రారంభించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 9లక్షల ఎకరాలకు గోదావరి జలాలను అందించే లక్ష్యంతో 2654కోట్ల రూపాయల వ్యయంతో పూర్తయ్యే ప్రాజెక్టును గతప్రభుత్వం రీ డిజైన్ పేరుతో 20వేల కోట్ల రూపాయలకు పెంచి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమేకాక నేటివరకు ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరాకు సాగునీరు అందివ్వక పోవడంతో రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి సారించింది. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో గోదావరి జలాలు వృధాగా సముద్రంలో కలువకుండా వుండేందుకు సీతారామ ప్రాజెక్టును సద్వినియోగ పరుచుకొని గోదావరి జలాలను ఉమ్మడి ఖమ్మం జిల్లాకు తరలించాలనే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దశలవారీగా గోదావరి జలాలను ఏన్కూరు జూలూరుపాడు సుజాతనగర్ కొత్తగూడెం దమ్మపేట పాల్వంచ మండలాలలోని సాగుభూములతో పాటు పాలేరు జలాశయంకు తరలించాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. పంప్‌హౌజ్ పనివిధానం అధికారులను అడిగి తెలుసుకున్న మంత్రివర్గ బృందం కెనాల్ మార్గంద్వారా పాల్వంచ మండలం పూసుగూడెం వెళ్ళారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మహబూబాబాద్ ఖమ్మం పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ రామసాయం రఘురాంరెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అల ఖమ్మం సిపి సునీల్‌దత్ ఇరిగేషన్ శాఖ విద్యుత్‌శాఖ రెవెన్యూశాఖ అధికారులు పాల్గొన్నారు.



# పేలిన ప్రెజర్ బాంబ్ మహిళకు తీవ్ర గాయాలు

**చర్ల, ప్రభాత వార్త**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం చొక్కాల గ్రామానికి చెందిన సుమారు 100 మంది గ్రామస్తులు చత్తీస్ ఘడ్ మెడెం గ్రామంలో వెలసిన మల్లన్న దేవాలయ దర్శనానికి అడవిలో నడిచి వెళు తున్నారు. ఈ క్రమంలో కర్రెగుట్ట ప్రాంతానికి చేరుకున్న క్రమంలో పోలీసులే లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు అమర్చిన మందుపాతర ( ప్రెసర్ బాంబ్ ) పై ఎర్రా సుజాత అనే మహిళకు కాలు అడుగు వెయ్యడంతో ప్రమాధవశాత్తు పేలి తీవ్ర గాయమైంది. దీంతో సహచరులు గాయపడ్డ ఆమెను ఐదు కిలోమీటర్ల మేర జడ్డి కట్టి మోసుకొచ్చి గ్రామంలోకి తీసుకొని వచ్చి అక్కడి నుండి హుటాహుటిన వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై అప్రమత్తం అయిన పోలీసులు ప్రమాధానికి గల కారణాలను అడిగితెలుసుకొని విచారణ చేపట్టారు.



# డిసిసిబిలో తెగని పంచాయితీ...!!

**ఎజెండా అంశాలను తిరస్కరించిన డైరెక్టర్లు**

**ఎటువంటి చర్చజరగకుండా ముగిసిన సమావేశం**

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ పాలక మండలి సమావేశం ఎజెండాలోని అంశాలపై ఎటువంటి చర్చ జరగకుండా డైరెక్టర్ల తిరస్కరణతో ముగిసింది. గురువారం పాలక మండలి సమావేశాన్ని ఏర్పాటు చేయగా పది మంది డైరెక్టర్లు ఎజెండాలో తాము గతంలో కోరిన అంశాలను పొందుపర్చనందున తమ డిమాండ్లను పరిగణలోకి తీసుకొనందున ఎజెండాలోని ఇతర అంశాలను తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. డిసిసిబిలోని మెజారిటీ డైరెక్టర్లు పూర్తి స్థాయి అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు వీలుగా తీర్మానం చేసే అంశాన్ని ఎజెండాలో చేర్చాలని గత రెండు సమావేశాల నుంచి డిమాండ్‌చేస్తూ వస్తున్నారు. ఇటీవల జరిగిన సమావేశం సందర్భంలో కూడా ప్రధానంగా ఇదే అంశంపై విభేదించిన డైరెక్టర్లంతా సమావేశానికి హాజరుకాకుండా బహిష్కరించారు. ఈ సారి జరిగే సమావేశంలోనైనా ఎజెండా అంశాల్లో కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు వీలుగా తీర్మానం చేసే అంశం ఉండాలని, అదే విధంగా నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఉద్యోగులు సిబ్బంది బదిలీలపై సమీక్షించాలని, ఖాళీగా ఉన్న నాలుగు డైరెక్టర్ పోస్టులను వెంటనే భర్తీ చేసే అంశాలను ఎజెండాలో అంశాలుగా పొందుపరచాలని డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. అదే విధంగా పాలక వర్గం సభ్యులకు చెప్పకుండా 78లక్షలు ఇంక్రిమెంట్లు ఇవ్వడంపై కూడా సమావేశంలో చర్చ జరిగేందుకు ఏజెండాలో ఆ అంశం పెట్టాలని డిమాండ్ చేశారు. మొన్నటి సమావేశం సందర్భంలో దాదాపు డైరెక్టర్లు 14 మంది బ్యాంకు సీఈఓకు తమ డిమాండ్‌ను చెప్పారు. కాగా గురువారం సమావేశం ఏజెండాలో కూడా ఆయా డైరెక్టర్లు చెప్పిన అంశాలు చేర్చకపోవడంతో సదరు డైరెక్టర్లంతా సమావేశానికి హాజరైనప్పటికి ఎజెండాలోని ఇతర అంశాలను తిరస్కరిస్తున్నట్లు పేర్కొంటూ వెళ్లిపోయారు. మళ్లీ వచ్చే సమావేశంలోనైనా ఎజెండాలో తమ డిమాండ్లను పొందుపరిస్తేనే తాము సమావేశానికి హాజరవుతామని కూడా ఆ డైరెక్టర్లు మళ్లీ ప్రకటించారు.

**- గెస్ట్ హౌస్‌కు తాళం వేయడంపై ఆసక్తికర చర్చ-**

ఇది ఇలా ఉంటే ప్రస్తుత డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు డైరెక్టర్లంతా వచ్చి కూర్చునే గెస్ట్ హౌస్‌కు తాళం వేసినట్లు సమాచారం. దాంతో తాము కూర్చునే గెస్ట్ హౌస్‌కు తాళం వేయటం ఏమిటని డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య సదరు చైర్మన్‌ను నిలదీయడంతో మళ్లీ ఆయన తాళం తీసినట్లు సమాచారం. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య కొద్దిసేపు ఘర్షణ వాతావరణం ఏర్పడిందని చర్చ జరిగింది. డైరెక్టర్లంతా డిసిసిబికి వచ్చి కూడా సమావేశ మందిరంలోకి రాకుండా ఆ గెస్ట్‌హౌస్‌లో కూర్చుంటున్నారని అక్కడ కూర్చోకుండా చేసేందుకే అధ్యక్షుడు దానికి తాళం వేసే ప్రయత్నం చేశారని డిసిసిబి వర్గాల్లో చర్చ జరిగింది. ఇలా చేయడం ఏదో చిన్న పిల్లల మనస్తత్వంలా ఉందంటూ కొంతమంది డైరెక్టర్లు వ్యాఖ్యానించడం వినిపించింది. ఖరీప్ సీజన్ ప్రారంభమై రైతులంతా వ్యవసాయం పనుల్లో మునిగి తేలుతున్న సందర్భంలో సహకార బ్యాంకుల సహకారం రైతులకు ఎంతో అవసరం. ఇటువంటి తరుణంలో డిసిసిబి కీలక సమావేశాలు జరగకుండా వరుసగా వాయిదాలు పడడం రైతులపై ప్రభావం చూపుతుందని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఇదే పద్ధతిలో మరో సమావేశం కొనసాగితే నాబార్డుకు సమర్పించాల్సిన ఆడిట్ రిపోర్టు సకాలంలో పంపకపోతే ఇబ్బందులు ఎదురవుతాయని చర్చ కూడా డిసిసిబి వర్గాల్లో జరుగుతోంది. ఇదిలా ఉంటే చైర్మన్ దొండపాటి పాత్రికేయులతో మాట్లాడుతూ డైరెక్టర్లు ప్రతిపాదిస్తున్న అంశాలను ఎజెండాలో పొందుపర్చడానికి తనకు అభ్యంతరం లేదని కొత్త అధ్యక్షుడి ఎన్నికకు వీలుగా తీర్మానం చేయాలంటే ముందుగా నాలుగు డైరెక్టర్ పోస్టులు పూర్తి కావాలని అవి భర్తీ చేసేందుకు సమావేశం జరగాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. ఆయన వాదన ఇలా అంటే మెజారిటీ డైరెక్టర్ల వాదన మరోలా ఉంది. కొత్త అధ్యక్షుడు ఎన్నికకు వీలుగా తీర్మానం చేస్తే, తన పదవి పోతుందేమోనని అభిప్రాయంతోనే తమ అభిప్రాయానికి విలువనివ్వకుండా, అగౌరవపరుస్తున్నారంటూ డైరెక్టర్లు ఆరోపిస్తున్నారు. మొత్తం మీద డిసిసిబిలో ఇటు మెజారిటీ డైరెక్టర్లు, అటు చైర్మన్ మధ్య ఏర్పడిన పంచాయితీ ఇప్పట్లో తెగేలా కనిపించడం లేదు. సమావేశం ఎజెండా అంశాలను తిరస్కరించి బహిష్కరించిన డైరెక్టర్లలో తుళ్లూరి బ్రహ్మయ్య, బొర్రా రాజశేఖర్, లక్కినేని సుదీర్, ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, బోనాల లక్ష్మణరావు, కోటేశ్వరరావు, మేకల మల్లిబాబుయాదవ్, నూకల సైదులు, చావా వేణుగోపాల కృష్ణ, మోదుగు పుల్లారావు తదితరులు ఉన్నారు.






















